ANDHRA JYOTI, Vijayawada, Regd. No H 543

ఉదయం

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

Telephone : 4313

సంపుటి 8 : : సంచిక 188 | విజయవాడ, జనవరి 8, 1968 సోమవారం | 6 పేజీలు 12 పైసలు

File Copy
121004

చందా రేట్లు

	ఏజెంటు ద్వారా రు. న.పై.	పోస్టుద్వారా రు. న.పై
ఒక మాసానికి	3-75	4-25
మూడు మాసాలకు	11-25	12-75
ఆరు మాసాలకు	22-50	25-50
సంవత్సరానికి	45-00	50-00

నష్ట్యులేవనో వేనేబో
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

నిజలింగప్ప పట్ల ప్రజానీరాజనం

హైదరాబాద్, జనవరి 7— కాంగ్రెసు అధ్యక్షునిగా ఎన్నికయిన శ్రీ ఎస్. నిజలింగప్పకు ఆంధ్ర రాజధాని పౌరుల అపూర్వ ఆదరాభిమానాలు పెక్కు రీతులలో నేడు అభివ్యక్తమయినవి. మేడిపల్లి బాల్కనీలనుంచి పూలవాన కురిపించడంతోపాటు ఊరేగింపు సందర్భంలో పోలీసు బందోబస్తు అధిగమించి ఆయనతో కరచాలనం చేయడానికి ప్రజలు ముందుకు తోసుకువచ్చారు.

శ్రీ నిజలింగప్పకు ఆంధ్ర రాజధాని అపూర్వ స్వాగతం

పదిమైళ్ల పొడవున బ్రహ్మాండమైన ఊరేగింపులో కాంగ్రెసు నాయకులకు ఐదు లక్షల మంది జేజేలు

కాంగ్రెసు మహాసభల సందర్భంగా కలకలలాడుతున్న జంటనగరాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) లాల్‌బహదూర్‌నగర్, జనవరి 7—

మద్రాసు నుంచి స్పెషల్ రైలులో ఇక్కడికు నేటి ఉదయం వచ్చిన కాంగ్రెసు అధ్యక్షులుగా ఎన్నికయిన శ్రీ ఎస్. నిజలింగప్పకు అఖండ స్వాగతం లభించింది.

శ్రీ నిజలింగప్పతో పాటు అధ్యక్ష పదవి విరమణ చేసనున్న శ్రీ కామరాజ్ కూడా వున్నారు. సికిందరాబాద్ స్టేషన్‌లోకి స్పెషల్ రైలు వస్తున్న సందర్భంలో "కాంగ్రెసు జిందాబాద్" అంటూ దిక్కులు పిక్కటిల్లే నినాదం వినవచ్చింది. నేపన్‌ను అందంగా అలంకరించారు. మామిడి తోరణాలు, పూలతో నేత్రపర్వంగా స్వాగతం ఏర్పాటు జరిగాయి.

రైలు స్టేషన్‌లోను, వెలుపల స్వాగతం యివ్వడానికి వచ్చిన జనసందోహాన్ని అదుపులో పెట్టడానికి పోలీసులు, కాంగ్రెసు వలంటీర్లు ఎంతో శ్రమపడవలసి వచ్చింది.

శ్రీ నిజలింగప్ప, శ్రీ కామరాజ్ రైలు పెట్టె నుంచి దిగే సందర్భంలో ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కాకాని వెంకటరత్నం పూలమాలతో స్వాగతం చెప్పారు. మైసూరు ఎడ్యుకేషన్ మంత్రి, నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ కూడా స్వాగతం ఇవ్వడానికి వచ్చినవారిలో వున్నారు.

శ్రీ నిజలింగప్ప, శ్రీ కామరాజ్‌లను ఊరేగింపుగా అనుకొని వెడుతున్న సందర్భంలో జంటనగరాల పౌరులు హృదయపూర్వక స్వాగతం యిచ్చారు. ఉభయ నాయకులకు ఇద్దరు బాలికలు హారతి యిచ్చారు.

ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ముందునడుస్తూండగా, శ్రీ నిజలింగప్ప, శ్రీ కామరాజ్‌లు పెనుకే వచ్చారు. స్టేషన్ ఎదురుగా వున్న కారు వద్దకు నాయకులు వెడుతున్న సమయంలో ఎడు వైపుల కిన్న సంప్రదాయ దుస్తులలో వున్న బాలికలు పూలవాన కురిపించారు.

రైల్వే ప్లాటుఫారం వద్ద కాంగ్రెసు నాయకుల రాక సందర్భంలో స్వాగతం యిచ్చేందుకు ఏర్పాటుచేసిన "నాదస్వరం", "నిజలింగప్ప జిందాబాద్", "కాంగ్రెసు జిందాబాద్" నినాదాలతో మరుగున పడి పోయింది.

ఊరేగింపు ప్రారంభానికి ముందు శ్రీ నిజలింగప్ప కాంగ్రెసు సేవాదళం వలంటీర్ల గౌరవ వందనం స్వీకరించారు.

బ్రహ్మాండమైన ఊరేగింపు ముందు మోటారు సైకిళ్ళపై వలంటీర్లు వున్నారు. ఊరేగింపులో పెద్ద లారీలో రైతులు కూడా పాల్గొన్నారు.

ఊరేగింపు ఎన్ మళ్ళ దూరంలో వున్న అతిథి భవనానికి వెళ్ళింది.

శ్రీ నిజలింగప్పతోపాటు శ్రీ కామరాజ్, శ్రీ బ్రహ్మానందరెడ్డి వున్నారు.

కాంగ్రెసు నాయకులకు దాదాపు అయిదు లక్షల మంది స్వాగతం యిచ్చారు.

నాయకులు స్టేషన్‌కు వచ్చి, స్వాగతం ఏర్పాట్లను పర్యవేక్షించినప్పటికి స్పెషల్ రైలు రావడంతోనే దాదాపు గందరగోళ పరిస్థితి ఏర్పడింది. శ్రీ నిజలింగప్ప, శ్రీ కామరాజ్‌ను జన సమూహం చుట్టు ముట్టగా ముఖ్యమంత్రి, రెవిన్యూ మంత్రి ఇతరులు వెలుపలికి తీసుకువెళ్లవలసి వచ్చింది.

స్పెషల్ రైలులో కాంగ్రెసు నాయకులతో పాటు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి, మాజీ మంత్రులు శ్రీ ఎస్. టి. పి. పట్టాభిరామారావు, శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి కూడా వచ్చారు.

స్పెషల్ రైలు మద్రాసునుంచి నేటి ఉదయం సరిగా పది గంటలకు సికిందరాబాద్ స్టేషన్‌కు వచ్చింది.

జనంలో చుక్కుండినవారిలో కేంద్ర మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు కూడా వున్నారు.

స్థానిక వార్డ జనం విలవిలదానికి స్థలం లేనందున వేలాది కార్మికులు జంటనగరాల పౌరులు కింగ్స్‌వే, మహాత్మాగాంధి రోడ్డు కిరువైపులా విలవిలపడివున్నారు. సికిందరాబాద్ స్టేషన్ నుంచి లాల్‌బహదూర్ నగర్ వరకు దారిపొడుగునా జనసందోహం రోడ్డు కిరువైపులా విలబడ్డారు. అనేక మంది ఊరేగింపుతో పాటు ఎడుగెత్తుతూ వెళ్ళారు.

ఊరేగింపు ముందు శ్రీ నిజలింగప్ప, శ్రీ కామరాజ్, శ్రీ బ్రహ్మానందరెడ్డి ఓపెన్ కారులో వున్నారు. కారులో ముందు సీటులో శ్రీ కాకాని వెంకటరత్నం కూర్చున్నారు. వెనక సీటులో మధ్యలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇరువైపుల శ్రీ నిజలింగప్ప, శ్రీ కామరాజ్ కూర్చున్నారు.

నర్సార్ ఎస్టేట్ రోడు వద్దకు ఊరేగింపు వచ్చినప్పుడు నగర మేయరు శ్రీ కొండారెడ్డి నాయకులకు పూలమాలలు వేశారు.

ఊరేగింపు మహాత్మా గాంధి రోడ్డు, రాష్ట్రపతిరోడ్డు, టాంక్‌బండ్, ఇక్షీపేట్ అబిడ్స్ సర్కిల్, మొజంజాహి మార్కెటు, గాంధి విగ్రహం, నాంపల్లి, లాల్ బహదూర్ స్టేడియం మీదుగా వెళ్ళింది, దారి పొడవునా 71 అర్చీలను నిర్మించారు.

ఊరేగింపును చూడడానికి దారి పొడవునావున్న భవనాలపైన, చెట్లపైన, ప్రహరీ గోడలపైన ప్రజలు గంటల తరబడి నిలబడి వున్నారు.

ఊరేగింపు అబిడ్స్‌కూడలికి దాదాపు రెండు గంటలు పట్టింది.

మొత్తం పదిమైళ్ళ పొడవు మార్గంలో ఊరేగింపు రావడానికి దాదాపు మూడు గంటలు పట్టింది.

ముందుకు తోసుకొస్తున్న జనసందో

(మిగతా 4వ పేజీలో)



హైదరాబాద్‌లో దాదాపు అయిదులక్షల మంది వీక్షించిన కాంగ్రెసు కొత్త అధ్యక్షుని ఊరేగింపులో ఒక భాగం (మరికొన్ని ఫొటోలు 3 వ పేజీలో)

కొత్త వర్కింగ్ కమిటీ సభ్యుల ఎన్నిక

పదవ తేదీన జరపాలని నిర్ణయం

హైదరాబాద్, జనవరి 7— కాంగ్రెసు కొత్త వర్కింగ్ కమిటీ సభ్యుల ఎన్నిక పదవ తేదీన జరుగుతుంది.

నామినేషన్లను తొమ్మిదవ తేదీ ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంటలోపుగా దాఖలుచేయాలి.

నామినేషన్ల పరిశీలన రెండు గంటల వరకు జరుగుతుంది. ఉప సంహరణలు సాయంత్రం ఆరు గంటలలోపు జరిగాలి.

ఓటింగ్ పదవ తేదీ ఉదయం తొమ్మిది, మధ్యాహ్నం ఒంటిగంట మధ్య జరుగుతుంది.

ఈ కార్యక్రమాన్ని కాంగ్రెసువర్కింగ్ కమిటీ రూపొందించింది.

పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ టి. మణ్యాన్ రిటర్నింగ్ ఆఫీసరుగా వుంటారు.

శ్రీ కె. రఘురామయ్య పోటీచేసే అవకాశం

హైదరాబాద్, జనవరి 7— కొత్త కాంగ్రెసు వర్కింగ్ కమిటీకి ఎన్నికల విషయమై నిన్న ఇక్కడ ఎ. ఐ. సి. సి. సభ్యుల మధ్య ఇంకొక్క దఫా జరిగాయి.

ఎన్నిక ద్వారా భర్తీ కావలసిన స్థానాలు ఏడు వాటికి డాక్టర్ మనుభాయ్ షింగ్, శ్రీ దలీరామ్ భగత్, శ్రీ ఎస్. ఎన్. మిశ్రా, శ్రీ దినేష్‌సింగ్, శ్రీ ఎ. బి. గుప్తా, శ్రీ మోహన్ లాల్ సుఖాడియా, శ్రీ సి. సుబ్రహ్మణ్యం, శ్రీ రామ్‌కృష్ణ హెగ్డే, శ్రీ కె. డి. మాలవియా, శ్రీ కె. రఘురామయ్య పోటీ చేయగలరని భావిస్తున్నారు.

ఇప్పటి వరకు నామినేషన్ సభ్యులుగా వున్న శ్రీ అతుల్ ఘోష్, ఎస్. కె. పాటిల్ కూడా ఈ వారి పోటీచేయవచ్చునని భావిస్తున్నారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి కమిటీకి నామినేట్ కావచ్చు. ఆయన పార్లమెంటరీ బోర్డులో శ్రీ సంజీవరెడ్డి లోకసభ స్పీకరుగా ఎన్నిక కావడంతో ఖాళీ అయిన స్థానానికి కూడా ఎన్నిక కావచ్చు.

రైల్వే స్టేషన్‌వద్ద స్వాగతం విశేషాలు

సికిందరాబాద్ స్టేషన్‌వద్ద కాంగ్రెసు నాయకులకు స్వాగతం ఇవ్వడానికి వచ్చిన వారిలో కాంగ్రెసు మాజీ అధ్యక్షులు శ్రీ డి. సంజీవయ్య, కేంద్రంలో వి. ఆంధ్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, రాష్ట్ర మంత్రులు కూడా వున్నారు.

స్పెషల్ రైలు రావడానికి గంటముందు

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశం

రాజకీయ తీర్మానం రచనకు ఉపసంఘం

విషయ నిర్ణయ సభలో ఆర్థిక పరిస్థితిపై మురార్జీ ప్రకటన చేయాలని కూడా నిర్ణయం

లాల్‌బహదూర్‌నగర్, జనవరి 7—

కాంగ్రెసు మహాసభ విషయ నిర్ణయసభలో ప్రతిపాదించనున్న రాజకీయ తీర్మానాన్ని రూపొందించే నిమిత్తం కాంగ్రెసు వర్కింగ్ కమిటీ నేడు ఉన్నతాధికార ఉప సంఘాన్ని ఏర్పాటుచేసింది.

ఆర్థిక పరిస్థితిపై సమగ్రమైన ప్రకటన చేయడంతో ఉపప్రధాని శ్రీ మురార్జీదేశాయ్ చర్చను ప్రారంభించాలని కూడా వర్కింగ్ కమిటీ నిర్ణయించింది.

వర్కింగ్ కమిటీ సమావేశాన్ని గురించి రాదని, రెంటిపై విడివిడిగా తీర్మానాలు ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ పత్రికలకు వుండాలని వర్కింగ్ కమిటీ ఏకగ్రీవంగా అభిప్రాయపడింది.

వర్కింగ్ కమిటీ చర్చలకు అనుగుణంగా తీర్మానాన్ని తిరిగి తయారుచేయడానికి హోం మంత్రి శ్రీ వై. బి. చవాన్, శ్రీ సి. సుబ్రహ్మణ్యం, డాక్టర్ రామ్ సుభగ్ సింగ్, శ్రీ సాదిక్ అలీలతో ఒక సంఘాన్ని ఏర్పాటు చేశారు.

కాంగ్రెసు వర్కింగ్‌కమిటీ నేటిసాయంత్రం దాదాపు మూడుగంటలపాటు దేశంలో రాజకీయ పరిస్థితి సుదీర్ఘంగా తీర్మానాన్ని చర్చించింది అసమగ్రంగా చర్చించింది.

రేపు తిరిగి దీనిపై చర్చ కొనసాగిస్తారు.

అఖిలభారత కాంగ్రెసు కమిటీలో రాజకీయ పరిస్థితిపైన, ఆర్థిక పరిస్థితిపైన విడివిడిగా రెండు తీర్మానాలు ప్రతిపాదించనున్నారు.

ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ వర్కింగ్ కమిటీలో ప్రతిపాదించిన అసలు ముసాయిదా, రాజకీయ ఆర్థిక పరిస్థితిపై సమగ్రమైన సమీక్ష రూపంలో వున్నది.

అయితే చర్చల సందర్భంలో రాజకీయ వాతావరణంపై, ఆర్థిక పరిస్థితిపై ఎ. ఐ. సి. సి. సభ్యులు అభిప్రాయాలను వెలిబుచ్చడానికి పూర్తి అవకాశాలు కల్పించే నిమిత్తం విడివిడిగా రెండు తీర్మానాలు ప్రతిపాదించాలని వర్కింగ్ కమిటీ సభ్యులందరూ అభిప్రాయపడినట్లు.

(మిగతా 5వ పేజీలో)

కాంగ్రెసు అధ్యక్షుడు, ప్రధాని ప్రసంగాలలో తెలుగు పలుకులు

హైదరాబాద్, జనవరి 7— కాంగ్రెసు కొత్త అధ్యక్షుడు, ప్రధాని నేడు తమ మొదటి బహిరంగసభలో కొన్ని తెలుగు మాటలను ఉపయోగించారు.

శ్రీమతి గాంధి యువజన కాంగ్రెసు సదస్సులు ప్రారంభోత్సవం చేస్తూ, ఆంధ్ర ముఖ్యమంత్రిని బ్రహ్మానందరెడ్డిగారు అని, శ్రీ నిజలింగప్పను నిజలింగప్ప గారు అని అన్నారు.

హైదరాబాద్‌లో తాను వుండే ఆరు రోజులలో మరికొంత తెలుగు నేర్చుకొనగలనని ఆశాభావాన్ని ఆమె వెలిబుచ్చారు.

ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన శ్రీ నిజలింగప్ప యువకుల పక్షాన సంతోషిస్తూ, "మళ్ళీ కలుద్దాం" అని తెలుగులో అన్నారు.

తెలుగులో మాట్లాడాలని తరచు ఎంతగా అభిలాష పుట్టినప్పటికి తనకు ఆ భాషాజ్ఞానం తగినంత లేదని అయిన అన్నారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి తన ప్రసంగాన్ని ఇంగ్లీషులో ప్రారంభించగా ప్రేక్షకులలో అధిక భాగం తెలుగులో ప్రసంగించాలని కోరారు. అప్పుడు అయిన "ఇంగ్లీషు నాకు అంతగా రాదు" అని అంటూ తెలుగులో ప్రసంగించారు.

ప్రధానికి ఘనస్వాగతం

హైదరాబాద్, జనవరి 7— ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేటి మధ్యాహ్నం ఢిల్లీ నుంచి ఇక్కడకు వచ్చిన సందర్భంలో వేలాది అమెకు ఘన స్వాగతం యిచ్చారు.

శ్రీమతి ఇందిరా గాంధితోపాటు ఉప ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్, కేంద్ర ఆహార శాఖ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్, మాజీ ఆహార శాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం కూడ వచ్చారు.

ప్రధానికి ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ పట్టం థానుపిళ్ళై, ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, కేంద్ర ఉక్కు గనుల శాఖామంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి, ఇంతకు పూర్వం ఇక్కడకు వచ్చిన ఇరవై కేంద్ర మంత్రులు, రాష్ట్రాల ముఖ్యమంత్రులు, స్వాగతం చెప్పారు.

ప్రధాని ప్రత్యేకంగా వచ్చిన కొద్దిసేపటికి కేంద్ర హోం మంత్రి శ్రీ వై. బి. చవాన్, కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి శ్రీ దినేష్ సింగ్ కూడా వచ్చారు.

శ్రీమతి ఇందిరా గాంధికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు, అహ్వాన సంఘం అధ్యక్షుడు, శ్రీ కాకాని వెంకటరత్నం ప్రభృతులు స్వాగతం చెప్పి పూలమాలలు వేసారు.

ప్రధాని రాష్ట్రభవన్‌లో వుంటారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, తదితర ప్రముఖులు కాళ్లు విమానాశ్రయం నుంచి కదలగానే వేలాది ప్రజలు సుదీర్ఘ హర్షధ్వానాలు చేశారు.

విమానాశ్రయం నుంచి రాష్ట్రభవన్ వరకు గల ఏడు మైళ్ళ పొడవునా రోడ్డుపై వరుసలో ప్రజలు గుమిగూడి ప్రధానికి ఘన స్వాగతం చెప్పారు.

మొత్తం మార్గం పొడవునా ఆర్చీలతో, కాంగ్రెసు పతాకాలు తోరణాలతో అలంకరించారు ఆర్చీలపై ప్రధానికి స్వాగతం చెబుతూ వినాదాలు వ్రాశారు.

సికిందరాబాద్ స్టేషన్‌లో దిగగానే శ్రీ నిజలింగప్పకు భారతదేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన మహిళలు హారతులిచ్చారు.



1968 జనవరి 8 సోమవారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
పుష్య శుద్ధ అష్టమి
అష్టమి: ఉ॥ 9.59 రేవతి: మ॥ 11.10
వర్జ్యం: లేదు

1968 జనవరి 9 మంగళవారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
పుష్య శుద్ధ నవమి
నవమి: మ॥ 12.00 అశ్విని: మ॥ 1.37
వర్జ్యం: ఉ॥ 9.13 నుంచి 10.59 వరకు
,, రా॥ 12.16 ,, 2 03 ,,

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

ఇండో-పాక్ సంబంధాలు

ఆరు నెలలు స్నేహం చేసే వారు వీరవుతారని సామెత. చైనాతో చెలిమి చేసిన పాకిస్తాన్ దౌత్య మర్యాదల విషయంలో చైనా అరుగు జాడలనే అనుసరిస్తున్నది.

ఢాకాలోని మన డిప్యూటీ హైకమిషనర్ కార్యాలయంలో ప్రథమ కార్యదర్శిగా పని చేస్తున్న శ్రీ పి. ఎన్. ఓరూను పాకిస్తాన్ ప్రభుత్వం 24 గంటలలోగా దేశం విడిచి వెళ్ళవలసిందిగా ఆజ్ఞాపించింది. ఆయన తమ దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నాడని అపకీర్తారోపణ చేసింది.

దీనికి ప్రతిక్రియగా ఇండియా ప్రభుత్వం ఢిల్లీలోని పాకిస్తాన్ హైకమిషన్‌లో పనిచేసే ఉద్యోగిని 24 గంటలలోగా వెళ్ళిపోవలసిందిగా ఉత్తర్వు చేసింది. ఇదంతా అతిత్వరితంగా జరిగిపోయింది.

దీనితో ఇండియా, పాకిస్తాన్‌ల సంబంధాలు మరొకసారి విషమించాయి. మన దౌత్యోద్యోగులపై ఆధార రహితంగా ఆరోపణలు చేయడం, వారిని దేశం నుంచి వెడలనడపడం పాకిస్తాన్‌కు ఇది మొదటిసారికాదు. అప్పుడప్పుడు జరుగుతూనే వున్నది. కాని, ఈసారి అది జరిగిన సమయం మాత్రం ప్రత్యేకించిగమనించదగింది.

షేక్ అబ్దుల్లా సుహృద్భావ సూచకంగా ఇండియా ప్రభుత్వం ఇటీవలనే విడుదల చేసింది. విడుదలకాగానే ఆయన ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య స్నేహాన్ని నెలకొల్పడమే తన ధ్యేయమని, దానికోసం తన యావజ్జీవితాన్ని ధారపోస్తానని ప్రకటించారు. ఉభయ దేశాల మధ్య యుద్ధమే జరిగితే ఇక్కడి ముస్లిములు, అక్కడి హిందువులు నష్టపడతారని ఆయన హెచ్చరించారు.

అబ్దుల్లా ప్రకటనలు తమకే అనుకూలంగా వున్నట్లు పాకిస్తాన్ వ్యాఖ్యానించింది. కాని, బహుశా వాటిలోని ఈ భాగం దానికి రుచించకపోయి వుండవచ్చు. కనుకనే అబ్దుల్లాకు చెంపపెట్టుగా దౌత్యోద్యోగి బహిష్కరణ ద్వారా ఇండియా పట్ల తన విద్వేషాన్ని మరొకసారి వెల్లడించింది.

మొన్నటి పత్రికా గోష్ఠిలో ప్రధాని ఇందిరాగాంధి పాకిస్తాన్‌తో మనం స్నేహాన్నే కోరుతున్నట్లు పునరుద్ఘాటించడమే కాదు, ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్‌తో ముఖాముఖి చర్చలకైనా తాను సిద్ధమేనని విస్పష్టంగా ప్రకటించారు. అయితే, అట్టి చర్చలకు ముందు వాటికి అనుకూల వాతావరణం ఏర్పరచడం అవసరమని ఆమె అన్నారు. దీనికి సమాధానమే కావచ్చు పాకిస్తాన్ ప్రభుత్వం చర్య. చర్చలకు అనుకూల వాతావరణానికి బదులు బుద్ధిపూర్వకంగా పాకిస్తాన్ ప్రభుత్వం ప్రతికూల వాతావరణాన్ని కల్పించింది. ఈ చర్య తర్వాత ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ సహృదయుడని తాను విశ్వసిస్తున్నట్లు మొన్న చెప్పిన మాదిరిగా షేక్ అబ్దుల్లా మరొకసారి చెప్పగలరా?

కాశ్మీర్ పై మన వైఖరిలో మార్పులేదని, ఆ వైఖరి పరిధిలోపల ఎట్టి సర్దుబాట్లకైనా అవకాశం కలదని ప్రధాని ఇందిరాగాంధి మొన్నటి గోష్ఠిలో చెప్పి వుండిరి. కాశ్మీర్ ఇండియాలో అంతర్భాగమన్న మాటకు తిరుగులేదు. కాని, ఉభయదేశాల మధ్య స్నేహ సంబంధాలు నెలకొల్పవలసిన అవసరం దృష్ట్యా చిత్తశుద్ధితో చర్చలు జరపడానికి ఇండియా సిద్ధంగానే వున్నది. కాని, మొన్నటి ఢాకా ఉదంతం వంటి చర్యలను పాకిస్తాన్ తిరిగి తిరిగి చేస్తున్నకొద్దీ ఉభయదేశాల సంబంధాలు మరింత చెడిపోవడమే తప్ప చర్చలకు అనుకూల వాతావరణం ఏర్పడడం అసంభవం. ఈ పరిస్థితిలో అబ్దుల్లా ఇంకా ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య సామరస్య సాధనను తన జీవిత కర్తవ్యంగా భావించడం ఆశ్చర్యం కలిగించక తప్పదు.

కాంగ్రెసు విద్వేషం తెచ్చిన విపరీత పరిణామాలు

శ్రీ జి. సి. కొండయ్య

చాలాకాలంగా భారత రాజకీయ పరిణామాలలో గర్భితమైవున్న అరాజక-ప్రజాస్వామ్య వ్యతిరేక పోకడలు 1967 ప్రారంభంలో జరిగిన నాలుగవ జనరల్ ఎన్నికలు వాటి ఫలితాలలో స్పష్టంగా రాజకీయ వీధులలో ప్రతిధ్వనిస్తున్నాయి. ఇవి వినిపిస్తున్నా-కనిపిస్తున్నా-ఏమీ జరగలేదని దస్సరించే ప్రముఖులు సంఘంలో వుంటే వారిని చూచి ఆలివర్ గోల్డ్‌స్మిత్ ఇంకేమీ అనలేము. కాని సంఘంలో మంచికి చెడ్డకు ఒక పోకడకు పట్టుబడిన తరువాత పకలంలో దానిని అరికట్టలేనప్పుడు దాని సంపూర్ణ వ్యరూపం, ఫలితాలను సంఘం మొత్తం అనుభవించక తప్పదు. మానవ చరిత్ర పరిణామాన్ని పరిశీలించినవారైనా ఈవిషయాలను అంగీకరించుతారు. నాల్గవ జనరల్ ఎన్నికలకు ముందు దృశ్యం ఇక్కడ అప్రస్తుతం. గత సంవత్సరం పరిణామం ఏమిటనిస్తున్నదంగా చూస్తే రానున్న కాలం ఎలా వుండగలదో వూహించడం కష్టంకాదు.

విజయానికి కాంగ్రెసులాంటి పెద్ద పార్టీమంది నేడు అనూహ్యంగా అధికారంలోకి వచ్చిన ఏపార్టీ కూడా పరిమాణాన్ని వూహించలేదు. ఈ విషయం విపక్ష పార్టీల ఎన్నికలముందు వాటి అంచనాలు వెల్లడిస్తాయి. దీనివి ఇట్టి దేశంలో ప్రజా పోకడలను రాజకీయ పార్టీలు అంచనా వెయ్యలేకపోయినవనేది స్పష్టం. ఇంత ఓటమి సంభవిస్తుందని కాంగ్రెసు కాని, అధికారానికి వస్తామని ప్రతిపక్షాలు కాని భావించడంలేదు. ఫలితాలు ప్రకటిత మవడంతో రూపొందిన దృశ్యం అయా వార్తలను విచిత్రమైన సంయోగంలో ఇరికించింది.

కాంగ్రెసు మొదట మితవాద కమ్యూనిస్టుపార్టీల వరకు బూర్జువా-భూస్వామ్య అభివృద్ధి విరోధక, సామ్రాజ్యవాద గులాంగిరి పార్టీలు కావున-శ్రామిక వర్గ నాయకత్వాన "పీపుల్స్ డెమోక్రటిక్ రాజ్య" స్థాపన జరగలంటే పై వర్గాలన్నింటికి వ్యతిరేకంగా-బహుళ సంఘటనలు, పోరాటాలు నిర్వహించాలని అతివాద కమ్యూనిస్టుల అంతరార్థం. కాంగ్రెసులో వున్న అభ్యుదయ పోకడనిస్తు వర్గాలతో కటిన కాంగ్రెసులో ఒక భాగంతోను, జనసంఘం, స్వతంత్ర పార్టీలను మినహాయించి, యితర పార్టీలను ఏకంచేసి జాతీయ ఐక్య సంఘటన ద్వారా ప్రజాస్వామ్య జాతీయ ప్రభుత్వాన్ని నిర్మించాలని మితవాద కమ్యూనిస్టుల సంఘం. అయితే, స్వతంత్ర జనసంఘం పార్టీలు, కమ్యూనిస్టులను వ్యతిరేకంగా నిలియితే కాంగ్రెసుతోసహా బిజెయిపుల కాంగ్రెసులో ఒక భాగంతోనైనా కలిసి జాతీయ ప్రభుత్వాన్ని ఏర్పరచాలని అభిప్రాయాన్ని ప్రకటించితే. కాంగ్రెసు దానికలి తన సొంత కార్యక్రమంతో ఐక్యసంఘటనలను వ్యతిరేకంగా, ఒంటరిగా నిలబడ దలచింది. ఇది ఎన్నికలకు ముందు ఎన్నికలు జరుగుతున్నప్పటి రాజకీయ అభిప్రాయ చిత్రణ.

ఎన్నికలు అయిపోయి-పరిణామాలు ప్రకటన కావడంతో రాజకీయ పార్టీల అంచనాలు ఎలా అదృశ్యమయ్యాయో. వాటి కార్యక్రమాలు అలా అయోమయమై పోయినాయి. అన్ని రాష్ట్రాలలోను కాంగ్రెసు బలం కుదించబడినా అన్నిటికన్నా పెద్ద పార్టీగా అది బయటపడింది. కాని చాలా రాష్ట్రాలలో కాంగ్రెసేతర పార్టీలు ఎకమైతే అధికారానికి వచ్చే అవకాశం కలిగింది. రాజకీయ అయోమయానికి ఇది చాలదా? అన్నట్లు విపరీతంగా ఇండిపెండెంట్లు చాలా రాష్ట్రాలలో ఎన్నికలకు రాజకీయ అస్థిరత్వానికి మరింత తోడ్పడింది. అంతేకాదు. చాలాకాలంగా కాంగ్రెసు ఏకైక అధికార పార్టీగా వుండడం క్రమేణ కాంగ్రెసు పార్టీ అధికారాన్ని చేజిక్కించుకొనడానికి తయారైన ఎన్నికల యంత్రంగా మార్చడమే మితిమీరకరకాల అవకాశవాదులు కాంగ్రెసులో క్రిక్కిరిసిపోవడం జరిగింది.

కొద్ది మినహాయితీతో కాంగ్రెసు గెలిచిన రాష్ట్రాలలో ఇట్టి అవకాశవాదులకు వారి విశృంఖలత్వంతో బయటపడడానికి అవకాశం కలిగింది. హరియానా, పంజాబ్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లలో ఇట్టి అవకాశవాదుల ఒక్కొక్క స్వార్థ అధికార లిప్సే ఏర్పడిన కాంగ్రెసు ప్రభుత్వాలను పడగొట్టింది. కాని, ఇట్టి కక్కుర్తివ్యక్తులతో ఏర్పడే ప్రభుత్వాలు అస్థికాలం నిలబడలేవు హరియానా, పంజాబులలో ప్రతిపక్ష ప్రభుత్వాలు ఎడగొట్టబడే అస్థిమిత పరిస్థితి ఏర్పడడానికి తిరిగి ఈ కక్కుర్తి వ్యక్తులే ఈకారణం. ఉత్తరప్రదేశ్, బీహార్ తుదకు మధ్యప్రదేశ్‌లలో వెర్రెదే ప్రతిపక్ష మిశ్రమ ప్రభుత్వాలు విషయంలో వూహించే కాలానికి ముందే పడిపోయినా ఆశ్చర్యం వుండదు.

ఇక ఎన్నిక బెంగాల్, కేరళ రాష్ట్రాలలో పరిస్థితి ప్రత్యేకమైనది. ఈ రెండు రాష్ట్రాలలోను అతివాద కమ్యూనిస్టుల నాయకత్వాన ప్రభుత్వాలు ఏర్పడినాయి. బూర్జువా ప్రభుత్వాలను అతివాద కమ్యూనిస్టులు ఏర్పరచారు. అతివాదులు అధికార తృష్ణకుపరిమ్ముల్లోలిగోతో కలవడానికి నయితం వారిని ప్రోత్సహిస్తే కేరళ జనసంఘం, స్వతంత్రులతో పయత్నం కలసి అధికారాన్ని చేజిక్కడానికి మితవాదులను అధికారతృష్ణ ప్రోత్సహించింది. పంజాబ్, బీహార్, ఉత్తర ప్రదేశ్‌లలో నేటి కలుషిత అధికార పెనుగులాట ఇంతటితో సమాప్తం కాదు. అదర్శాలు, విశ్వాసాలు, వాటి ఆధారంగా మేళవించబడి క్రమశిక్షణ క్రమేపి వమ్మయిపోయిన కాంగ్రెసులో అధికార పెనుగులాటే నిత్య కార్యక్రమం కావడం ఆశ్చర్యంలేదు. ఇట్టి వింత పరిణామంలో ఎదిన ఏ పార్టీకైనా ముఠా, కుల, ప్రాంతీయతత్వాలు ప్రాధాన్యతకు వస్తాయి.

అపవిత్రమైన కలయికలు

ఇంత నగ్నంగా జరిగే పెనుగులాటలో అవకాశవాదుల పాత్ర అధికమవుతుంది. కాంగ్రెసు ఎన్నికలలో అనేకరాష్ట్రాలలో కకావికలయిపోవడంతో అవకాశవాదులు అధికారతృష్ణ తల్లా కొనడానికి ఎవరితో కలవడానికైనా తయారైనారు. ముఠా, కుల, కొట్లాటలతో ఎన్నికలకు ముందే కొన్ని రాష్ట్రాలలో చిన్నాభిన్నమైన కాంగ్రెసువాదులు పోటీపార్టీలను పెట్టుకొని కాంగ్రెసు శక్తిని తగ్గించడానికి కారణమైనారు. బెంగాల్, బీహారు, ఒరిస్సా వగైరా రాష్ట్రాలలో విజయానికి కాంగ్రెసు బలం అంత అనూహ్యంగా కుదించబడడానికి ఈ చీలికలు. కాంగ్రెసులో అంతర్గతంగా పరస్పర విధ్వంసం బలమైన కారణమైనప్పటికి అతిశయోక్తి కానేదు. ఎన్నికల అనంతరం రూపొందిన ఈ దృశ్యంలో రాజకీయ విశ్వాసాలు, అదర్శాలు అతి హేయంగా జీవంలేని తుదకు జనసంఘం, స్వతంత్ర పార్టీలు కమ్యూనిస్టులతో కలిసి మిశ్రమ మంత్రి వర్గంలో చేరాయి. ఇది అయాపార్టీల నగ్న అధికార తృష్ణను అతిహేయంగా బయటపరిచేసింది. కాని పెకి కనిపించి అయోమయ రాజకీయ నాటకంలో స్పష్టమైన విరోధమైన రాజకీయపక్షాలు ఇమిడివున్నాయి. దేశంలో వున్న అన్ని ప్రతిపక్షాలు ఒక సంతతివారికి గురియయినట్లున్నాయి. ఈక్రమంలో కాంగ్రెసు పార్టీ అతిత్వరగా అంతర్ధానం కానున్నదనే దుర్వార్తకు ఇని గురియయ్యాయి. కాంగ్రెసుతో పోట పడడంలో, ద్వేషించడంలో ఎవరు ఉధృతంగా వుంటే భవిష్యత్తులో అధికారం వారిదని అభిప్రాయంతో ఏదుటలో పోటీపడుతున్నారు.

ఇట్టి భావంతో కాంగ్రెసువ్యతిరేక పరస్పరవిరుద్ధ రాజకీయ పార్టీలను మిశ్రమ ప్రభుత్వాల ఏర్పాటుకు ప్రోత్సహించింది. కాని, ఈ మిశ్రమప్రభుత్వాలలో ఎన్ని పార్టీలున్నాయో అన్నివిరిన్న సిద్ధాంతాలు, విధానాలు ఈ పార్టీలకు వున్నాయి. అంతే కాకుండా స్థానికంగా తిరిగి సంఘర్షణలలో ఈ పార్టీలకు సంబంధించిన వ్యక్తులు ఇరికించబడి వున్నారు. ఇతరత్రా వైవిధ్యభరితమైన, తీవ్రమైన విద్వేష వైరుధ్యాలు వుండనే వున్నాయి. కాంగ్రెసుపై వున్న ద్వేషంమధ్య సహజంగా పెనవేసుకువున్న విశ్వాస వైరుధ్యాలు మధ్య అధికార నిర్వహణ ఆచరణలో సంఘర్షణ అనివార్య మౌతుంది ఈ పార్టీలు దీనిని హరించలేకపోవడం ఆశ్చర్యకరమైన విషయం.

ఇట్టి అంతర్గత వైరుధ్యాలు నిత్యం పైకి ఉనికి ఎక్కడుక్కడ మిశ్రమ మంత్రి వర్గాల పతనం తప్పదు లేదు. వాటిని ఈ సంఘర్షణ చాటున మనలుతున్న రాజకీయ పార్టీలు - వాటి అంత్య ఆశయాలు. ఇట్టి నిత్య అంతర్గత సంఘర్షణలు లేవనెత్తే అనూహ్య అవాతం. దౌర్జన్య హింసాపూరిత వాతావరణంలో భారత రాజ్యాంగ వ్యవస్థ - ఇంకా దృఢమైన వునాదులు వేసుకోవలేని ప్రజాస్వామ్యం నిలబడగలదా? అనే ప్రశ్న విషయజ్ఞులను వేధిస్తున్నది.

భారతదేశంలో శ్రామికవర్గ నియంతృత్వం పేరుతో ఏకపక్ష ఎన్నికల తంతులో ఏకపక్ష నియంతృత్వ రాజ్యస్థాపనకు చాలా కాలంగా ప్రయత్నాలు జరుగుతున్న విషయం రహస్యంకాదు. రష్యా-చైనా తగాదాతో భారతదేశంలో పని చేస్తున్న నియంతృత్వ శక్తులలో చీలికలు కలిగి-అది అదర్శానికి చెరడానికి అనువరించే ఎత్తుగడలలో వైరుధ్యాలు ఏర్పడినాయి. ఇవి ఒక రకంగా ప్రజాస్వామ్య శక్తులకు ప్రోత్సాహకరమైనా - తక్షణ ప్రమాదకర పరిణామం కూడా. ఎందుకంటే చైనా భారతదేశానికి పరిహద్దు కావడం, యుద్ధం, విప్లవం ద్వారా ఇతర దేశాలలో నియంతృత్వాలను నెలకొల్పాలని అది పథకం వేయడం. చైనా మార్గం శ్రామిక ప్రజల పేరుతో కి సరైన మార్గమని విశ్వసించే శక్తులు దేశంలో వుండడం. దీనితోడు పాకిస్తాన్-భారతదేశ వాదాలను చైనా సహాయంతో సాధించడానికి పాకిస్తాన్ సిద్ధమవడం తెలిసో, తెలియకో పాకిస్తాన్ తమ పరమని మాధ్యంగా ఏమ్మే కొందరిదేశంలో వుండడం గమనార్హం. ఇట్టి అంతర్జాతీయ శక్తుల కలయిక ప్రమాదం ఏమీ వుండదని ఎవరు వూహించినా అర్థంలేని విషయమని చైనా, పాకిస్తాన్ దండయాత్రలు నిత్యం అన్ని విషయాలలోను అడేకాలు అనువరించే పద్ధతులు తేటతెల్లం చేస్తాయి.

కాంగ్రెసుపట్ల ద్వేషం

కాంగ్రెసు వ్యతిరేక పేరుతో ఏమి జరిగినా వరవాలేదనుకొనడం ప్రజాస్వామ్యం కానేదు పటకర్త - ప్రజాస్వామ్యం పేరుతోనే ప్రజాస్వామ్య రాజ్యాంగ వ్యవస్థ తల్లక్రిందులయ్యే దౌర్జన్య చర్యలు పురికొల్పడం. అంత్యంలో ప్రజాస్వామ్యం పునాదికి దెబ్బతీస్తే - దేశంలో నియంతృత్వ శక్తులకు పరిహద్దులలో పొంచివున్న శత్రు మూకలకు చేయూత నివ్వడం అవుతుందనేదికనిపిస్తున్న సత్యం. ఈ రాజకీయ అస్థిమితం - అయోమయ పరిస్థితులు దేశంలో స్పష్టమైన అరాజక బాధ్యతారాహిత్య, అసాంఘిక తత్వానికి పునాదులు వేసింది. భాషాసమస్య, పరిహద్దుల సమస్యలు, విద్యా సమస్యలు ఏవైనాకాదు, ముందు విద్యార్థులు బయటికి లాగడం. వీటితో అసాంఘిక శక్తులు కలవడంతో కొన్నిరాజకీయ పార్టీలకు తక్కువ అవకాశం లభించి సమస్త సమాజ సంఘ విధ్వంసం చెయ్యడం మంచి చేతి బాణాలుగా. ఇతర సాధనాలతో గెరిల్లా యుద్ధానికి వీధులలోకి దిగడం పరిపాటి అయిపోయింది.

ప్రజాస్వామంలో లభించే పౌరహక్కులను దుర్వినియోగం చేసిన ఏదేశంలో నూ ప్రజాస్వామ్యం నిలబడలేదు. ఏదో ఒక తరహా నియంతృత్వమే ఆ దేశాల గతి అయింది. అదేవిధంగా అధికారం కోసం పట్టనమ్మక ప్రజాస్వామ్యబద్ధ లక్షణాలు కాకుండా నియంతృత్వ శక్తుల నాయకత్వాన నడిచిన మిశ్రమ మంత్రివర్గాలు, ఐక్య సంఘటనలలో ఏర్పడిన అధికార క్రమంలో ప్రజాస్వామ్య పక్షాలు నొమ్మయి, అప్రజాస్వామ్య నియంతృత్వం ఏర్పడడానికి బాసానాలైనాయనే విషయం చరిత్ర చదివినంగా చరిత్ర ఋజువుచేసింది. ఇటీవలి మిశ్రమ మంత్రివర్గాల పరిపాలనా పరిణామంలో కలిసివస్తున్న సత్యం. అన్ని రాష్ట్రాలలోను మిశ్రమ మంత్రివర్గాలలోను కమ్యూనిస్టులు పైన కమ్యూనిస్టేతర పార్టీలు అనేక ఆరోపణలు ఒకపైపు చేస్తూవుంటే, రెండవపైపు, కమ్యూనిస్టులలో రెండు వర్గాలు పరస్పరం దూషణలు చేసుకుంటున్నాయి. ఈ ఆరోపణలలో గర్భితమైన అర్థం ఒక్కటే మిశ్రమ మంత్రివర్గాలలో చేజిక్కిన పదవులను ఉపయోగించుకొని ఇతర పార్టీలను అణచివేయడానికి ప్రయత్నిస్తున్నారని వీటి అర్థం. నియంతృత్వ శక్తులు ఆశయం సంపూర్ణ ఏకపక్ష నియంతృత్వమయినప్పుడు, ప్రలోభాలు, పదవులు అందుకు సాధనాలు మాత్రమే నన్నది సత్యం.

నేటి రాజ్యాంగం కలుగజేసిన హక్కులు పుణ్యమా అంటూ ఈ ప్రజాస్వామ్య పార్టీలనేవి పెరగగలిగాయి. అది అదృశ్యమైతే వీని అంతు దొరకదు. అంతేకాదు. సరైన ప్రత్యామ్నాయం లేకుండా ఈ దేశంలో నియంతృత్వం మలుపు కాకపోవచ్చు. అందుచేత 1967వ సంవత్సరం బయటపడిన భారత రాజకీయ దృశ్యం అతి ప్రమాదకరమైన దశను చేరుకొనినే గ్యారంటీ ఏమిటి? 1967 దేశంలో ప్రజాస్వామ్య శక్తులకు జాతీయ వాదులకు ఒక తీవ్రమైన సవాలు నిలిచింది. ఈ సవాలును ఎదిరించడానికి ప్రజాస్వామ్య పక్షాలు ముఖ్యంగా కాంగ్రెసు పద్ధతి దేశవ్యాపితంగా జాతీయతను, ప్రజాస్వామ్య చైతన్యాన్ని రేకెత్తించే సాధనాలుగా పార్టీలను పదునెక్కించడం ద్వారానే ఈ సవాలును సమాధానం దొరకవచ్చు.

హైదరాబాద్ కాంగ్రెస్ మహాసభ కర్తవ్యాలు

ప్రధాని, ఉపప్రధాని, కేంద్ర హోంమంత్రి అభిప్రాయాలు

హైదరాబాద్, జనవరి 7— హైదరాబాద్‌లో జరిగే కాంగ్రెసు మహాసభ కాంగ్రెసు సంస్థ అధికీకరణకు దోహదంచేయగలదని, ముందు రానున్న చిక్కులను అధిగమించడానికి సహాయపడగలదని తాను ఆశిస్తున్నానని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి పేర్కొన్నారు.

71 వ కాంగ్రెసు మహాసభ సందర్భంలో తీసుకొన్న మా వెనిరీకు అమె సందేశం యిస్తూ ఈ విషయం పేర్కొన్నారు.

"పరిస్థితులు మారుతున్నాయి. అయితే పవాలులను ఎదుర్కొనడం ద్వారా, సహజీవితంగా వ్యవహరించడం ద్వారా సంస్థ లేదా జాతి బలాన్ని, సమర్థ స్వరూపాన్ని పరిరక్షించుకోగలవు. ఆంధ్రప్రదేశ్ స్వాతంత్ర్య ఉద్యమంలో గణనీయమైన పాత్రను నిర్వహించింది. స్వల్ప వ్యవధిలో కాంగ్రెసు మహాసభకు ఏర్పాట్లు చేయడంద్వారా కాంగ్రెసు అదర్శాలపట్ల ఆంధ్రప్రదేశ్‌కు అపార గౌరవాభిమానాలు విదేశుతి మరొక స్థాయిలో వ్యక్తమయ్యాయి". అని అమె అన్నారు.

"ఉపాధ్యక్షతను స్వీకరించిన వారందరికి నా ధన్యవాదాలు"అని ప్రధాని అన్నారు.

ఉపప్రధాని సందేశం

ఉపప్రధాని శ్రీ మొరార్జి దేశాయ్ సందేశం పంపుతూ కాంగ్రెసు సంస్థకు పార్లమెంటరి విభాగానికి మధ్య మరింత సమన్వయం, సహకారం అవసరమని అన్నారు. కడచిన ఎన్నికల గుణపాఠాన్ని విస్మరించకుండా వుండడానికి ఈ దర్శ అత్యంత అవసరమని అయన ఉద్ఘాటించారు.

ఎన్నికల అనంతరం జరిగే ఈ మహాసభ పరిశీలించవలసిన అంశాలు అనేకం వున్నాయని అయన అన్నారు. హైదరాబాద్ కాంగ్రెసు మహాసభ కాంగ్రెసు ప్రతిష్ఠ పునఃస్థాపితం చేయడానికి దోహదం చేయాలనిన ఆశాభావాన్ని అయిన వ్యక్తపరచారు. ప్రజలకు సేవ చేయాలనే దృక్పథం అలవరచుకోవాలని అయన అన్నారు. కాంగ్రెసు సంస్థ లక్ష్యం అదేనని అయన స్పష్టపరచారు.

హోమ్ మంత్రి సందేశం

కేంద్ర హోం మంత్రి శ్రీ వై. బి. చవన్ సందేశం పంపుతూ ముక్తకంఠ. ప్రగతి పాదనలో హైదరాబాద్ కాంగ్రెసు మహాసభ స్పష్టమైన నిర్ణయాత్మకమైన మార్గాన్ని చూపించగలదనే ఆశాభావాన్ని వ్యక్తపరచారు.

దేశంలో రాజకీయ, సాంఘిక వాతావరణం హింసాత్మక ధోరణిలో కలుషితమైన పరిస్థితిలో కాంగ్రెసు మహాసభ జరుగుతున్నదని, ప్రజాస్వామ్య సంప్రదాయాలపట్ల ప్రజల విశ్వాసం సడలినదని అయన అన్నారు. ఈ పరిస్థితిలో ప్రజాస్వామ్య అదర్శాలపట్ల ప్రజలలో విశ్వాసం తిరిగి పొందుకొనేందుకు కాంగ్రెసు సంస్థ కృషిచేయాలని హింసాత్మక ధోరణులను అరికట్టేందుకు కాంగ్రెసుసంస్థపై ప్రత్యేక బాధ్యత వున్నదని అయన అన్నారు.

దేశ చరిత్రలో అపూర్వ సంఘటన

1885 లో కాంగ్రెసు సంస్థ సంస్థాపన

న్యూఢిల్లీ, జనవరి 7— 1885 లో జాతీయ కాంగ్రెసు ప్రథమ సమావేశం భారత దేశ చరిత్రలో చిరస్మరణీయమైన ఘటనగా సుప్రసిద్ధ చరిత్రకారుడు డాక్టర్ తారాచంద్ అభివర్ణించారు.

"భారత స్వాతంత్ర్య ఉద్యమ చరిత్ర" ద్వితీయ సంపుటిని కేంద్ర రేడియో, సమాచారశాఖ అధ్యాపన ప్రచురించారు. ఈ గ్రంథంలో డాక్టర్ తారాచంద్ జాతీయ కాంగ్రెసు ప్రథమ సమావేశం ప్రాధాన్యం గురించి వివరించారు.

ఏడు సంవత్సరాల అనంతరం "స్వాతంత్ర్య ఉద్యమ చరిత్ర" ద్వితీయ సంపుటిని మద్రాంతపం జరిగింది. ఏడు సంవత్సరాల క్రితం ప్రథమ సంపుటి వెలువడింది.

ద్వితీయ సంపుటి 640 పేజీలు. 1764 లో బక్సార్ యుద్ధం నాటి నుంచి బ్రిటిషు పరిపాలనను వ్యతిరేకంగా జరిగిన పోరాటాలను, ప్రజలలో వ్యక్తమయిన అసంతృప్తినీ దీనిలో వివరించడం జరిగింది.

1857 లో సిపాయి తిరుగుబాటు, జాతీయ కాంగ్రెసు సంస్థాపన, రాజకీయ ఉద్యమం అభివృద్ధి. కడచిన శతాబ్దంలో సాంఘిక, మత సంస్కరణలు మున్నగు అంశాలను దానిలో వివరించడం జరిగింది.

జాతీయ కాంగ్రెసు సంస్థాపన దేశ చరిత్రలో అపూర్వ సంఘటనగా డాక్టర్ తారాచంద్ అభివర్ణించారు. దీని పర్యవసానంగా నూతన శకం ఆరంభమైనదని, రాజకీయ సమైక్యత అభివ్యక్తమయినదని, ప్రజల వాంఛను అది ప్రతిబింబంగా రూపొందిందని డాక్టర్ తారాచంద్ వివరించారు.

అయితే 1885 లోనే కాంగ్రెసు భవిష్యత్తును గురించి అంచనా వేయడం కష్టమని, కాంగ్రెసు సంస్థ అనేక క్లిష్ట సూత్రాలను అధిగమించవలసివున్నదని. బ్రిటిష్ సామ్రాజ్య బలాధిక్యతను సవాలు చేయగల సంస్థగా రూపొందే ముందు కాంగ్రెసు సంస్థ నాయకత్వ ప్రాముఖ్యాన్ని ప్రజల ఆదరణను కూడా పొందవలసి వచ్చింది అయిన పేర్కొన్నారు.

అమెరికాలో గుండె మార్పిడి శస్త్ర చికిత్స

స్టాన్‌ఫోర్డ్, (కాలిఫోర్నియా) జనవరి 7— స్టాన్ యూనివర్సిటీ వైద్య కేంద్రంలో నేటి ఉదయం గుండె మార్పిడి శస్త్ర చికిత్స జరిగింది. దాని ఫలితం ఇంకా తెలియరాలేదు.

అమెరికాలో చేసిన ఈ మాదిరి శస్త్ర చికిత్సలలో ఇది రెండవది. అది పూర్తి కావడానికి దాదాపు అరు గంటలు పట్టింది.

ప్రఖ్యాత వైద్య నిపుణుడు డాక్టర్ నార్మన్ షుమ్ ఈ శస్త్ర చికిత్స జరిపారు.

హోంమంత్రితో షేక్ అబ్దుల్లా సంప్రతింపులు

న్యూఢిల్లీ, జనవరి 7— కేంద్ర హోం మంత్రి శ్రీ వై.బి. చవన్‌తో షేక్ అబ్దుల్లా నిన్న 75 నిమిషాల పేపు సంప్రతించారు.

షేక్ అబ్దుల్లా విశ్వందం నుంచి విడుదలైన తర్వాత హోం మంత్రితో కలవడం ఇదే ప్రథమం.

ఈ సమావేశానంతరం అబ్దుల్లా పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ తాను హోం మంత్రి 1947 నుంచి ఇప్పటివరకు రాజకీయ పరిస్థితిని సమీక్షించామని తెలిపారు. పాకిస్తాన్ నాయకులతో సంప్రతించవ దానికి మీరు అడేశం పెట్టే విషయం శ్రీ చవన్‌తో సంప్రతించారా అన్న ప్రశ్నకు ఇంకా తమ సంప్రతింపులు అస్థాయికి చేరుకో లేదన్నారు.

కేంద్ర నాయకులతో సంప్రతింపులు జరపడంతో తన ప్రధాన ఉద్దేశమేదో షేక్ అబ్దుల్లా స్పష్టంచేయలేదు. ఇండియా పాకిస్తాన్ సంబంధాలను అభివృద్ధి పరచడం అయన లక్ష్యంలో ఒకటిగా చెబుతున్నారు.

అబ్దుల్లా పారిశ్రామికాభివృద్ధి మంత్రి శ్రీ పక్రుద్దీన్ అలి అహ్మద్‌నుకూడా నేడు కలిశారు. న్యూఢిల్లీలో పాకిస్తాన్ హైకమిషనర్ కార్యాలయానికి వెళ్ళివచ్చారు. విదేశ వ్యవహారాల శాఖ కార్యదర్శి శ్రీ టి. ఎన్. కౌల్‌తో షేక్ అబ్దుల్లా ఈ రాత్రి సందర్శించారు.

దేశంలో కాంగ్రెసు సభ్యత్వం తగ్గుదల

-కార్యదర్శుల నివేదికలో వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జనవరి 7—

కాంగ్రెసు పార్టి ప్రాథమిక సభ్యత్వం లెక్కలనుబట్టి దేశంలో మూడవ వంతు ప్రజాదరణను అది కోల్పోయిందని తెలుస్తున్నది. కాంగ్రెసు పార్టీ కార్యదర్శులు సమర్పించిన నివేదికలో ఈ విషయం తేటతెల్లమైంది.

1964.65 లో కాంగ్రెసు ప్రాథమిక సభ్యత్వం 1,74,00000 ఉండేదని కాని 1966.67 లో సభ్యత్వం గడువు ఆరు మాసాలు పొడిగించినప్పటికి అది 1,10,00,000 కి తగ్గిపోయిందని ఆ నివేదికలో వివరించబడింది.

పక్రియ సభ్యత్వంకూడా తగ్గిపోయింది. 1964.65 లో 3:2000 మేరకు ఉన్న సభ్యత్వం 1966.67 లో అది 208000 కి తగ్గిపోయింది.

రాష్ట్రాలవారీ సభ్యత్వాన్ని పోల్చిచూసినప్పుడు ఉత్తరహిందుస్థానంలో కాంగ్రెసు పార్టి పటుకుబడినా తగ్గిపోయింది. పంజాబు, హరియానా, హిమాచల ప్రదేశ్, కేంద్ర పాలిత ప్రాంతమైన చండీఘర్‌లో 1964.65 పార్టి సభ్యత్వం 1,030 000 నుంచి 66.67 లో అది 1,163,000 తగ్గిపోయింది. పక్రియ సభ్యత్వం 38 284 నుంచి 16 000 కు తగ్గిపోయింది.

ఉత్తర ప్రదేశ్‌లో పార్టి సభ్యత్వం మరీ దిగజారిపోయింది. ప్రాథమిక సభ్యత్వం 5 476,000 నుంచి 150.000 కు తగ్గిపోయింది. పక్రియ సభ్యత్వం 106,000 నుంచే 26000 కు పడిపోయింది.

మధ్యప్రదేశ్‌లో ప్రాథమిక సభ్యత్వం 1,271,000 నుంచి 484000 కు పడిపోయింది. పక్రియ సభ్యత్వం 24,000 నుంచి 9,000కు పడి

ఊరేగింపు విశేషాలు

హైదరాబాద్, జనవరి 7 — ఏన్నటివరకు ఇత్తెహాదుల్ ముస్లిమీన్ సంస్థలో వున్న వర్గీయ నేతాం దత్తపుత్రులు పదిమంది, నేడు స్టేషన్ వద్ద గాని, ఊరేగింపులోగాని ముందు వరుసలో గల కొద్దిమంది ప్రముఖులతోపాటు వున్నారు.

నాయకులు వున్న టూపులేని కారు వెనుకనేగల ప్రముఖులకు చెందిన రెండు కార్ల వెనుకనే ఒక జీపులో వారు కూర్చున్నారు. వీరు అందరూ ఖాదీ దుస్తులు ధరించి, గాంధీ టోపీలు పెట్టుకున్నారు.

నాయకుల కారు వెనుకనే మరి ఇద్దరు తోటి మంత్రులతో ఒక కారులో వున్న వ్యవసాయ మంత్రి శ్రీ వి. తిమ్మారెడ్డి లాల్‌బహదూర్ స్టేడియం సమీపంలోని నేతాం కాలేజి సెంటరులో నేతాం దత్తపుత్రులు కారు లోపలికి మారారు. ఆయన తిరిగి అసెంబ్లీవద్ద తన కారులోనికి వెళ్ళారు.

పరిశ్రమల మంత్రి శ్రీ వి. వి. గుడిమూర్తి, శాసన సభ్యులు శ్రీ ఎం. ఎం. హషీం, మాజీ శాసన సభ్యుడు శ్రీ ఎం. ఎ. రషీద్‌గారలు ఊరేగింపుకు ముందుగా వెడుతూ, కింగ్స్‌వేలోను, మహాత్మాగాంధీ రోడ్డులోను, ఇరువైపుల నిరీక్షిస్తున్న ప్రజలకు వినాదా లివ్వవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

అమితోత్సాహపూరితులయిన ప్రజలు దారి పొడవునా, భవనాల పైనుంచి పూలవర్షం కురిపించారు. ఈ సందర్భంలో మొజాంజాహీ మార్కెట్ వద్ద యువకులు నిజలింగప్ప, కామరాజ్, ముఖ్యమంత్రి కూర్చున్న కారుపైన ఖాళీబుట్టను విసిరారు.

ఈ విధంగా ఆ కారుపై ఖాళీబుట్ట విసరబడడంతో ముఖ్యమంత్రి విస్మయుడైనారు.

దారి పొడవునా ఆనందోత్సాహాలతో ప్రజలు తమ ఇండ్లపైనుంచి పూలవర్షం కురిపించారు.

అసెంబ్లీ సమీపంలో జాన్‌మహల్ వద్ద కొందరు కార్యకర్తలు ఊరేగింపులో పాల్గొన్న ప్రజలకు మంచినీరు అందజేయడానికి చల్లని పానీయం నింపిన గ్లాసులతో బారులుతీరి నిలబడ్డారు.

ఊరేగింపులో మంత్రులు ఉపయోగించిన మూడు ప్రభుత్వం కారులు దారిలో నిలిచిపోవడం, తిరిగి స్టార్టు కావడానికి వాటిని కొందరు త్రోయవలసి రావడం జరిగింది.

మంత్రి శ్రీ అరిగె రామస్వామి వున్న కారు ట్యాంక్‌బండ్ మధ్యలో అకస్మాత్తుగా ఆగిపోయింది. అప్పుడు కొందరు దానిని త్రోయవలసి వచ్చింది.

పంజాగుట్ట వద్ద ముందుకు దాటిపోయే ప్రయత్నంలో ఒక లారీ వ్యక్తిగత ప్రతినిధులు వున్న జీపును ఢీకొన్నప్పుడు, డ్రైవర్ బుద్ధిశాలితనాన్ను, యుక్తితోను పెద్ద ప్రమాదం జరగకుండా నివారించాడు.

ఈ సంఘటన తర్వాత ఈ లారీ మరికొన్ని గజాలు వెళ్ళిన తర్వాత ముందువున్న పోలీసు ఆఫీసర్స్ జీపును ఢీకొనగా, ఆ లారీ డ్రైవర్‌ను అరెస్టు చేయడం జరిగింది.



సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌వద్ద కాంగ్రెసు కొత్త అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప ఊరేగింపు ప్రారంభదృశ్యం. కారులో కూర్చున్న శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీ కామరాజ్‌లను కూడా చిత్రంలో చూడవచ్చు

శాసనసభ్యులు పార్టీలు మార్చడంపట్ల కాంగ్రెసు కార్యదర్శుల విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జనవరి 7—

గత జనరల్ ఎన్నికల అనంతరం శాసనసభ్యులు విరివిగా పార్టీలు మార్చడం, కాంగ్రెసు పార్టీ సభ్యులే అధికార పార్టీ అభ్యర్థులను ఓడించడానికి కృషి చేయడాన్ని కాంగ్రెసు కార్యదర్శులు శ్రీయుతులు టి. మణియన్ సాదిక్ అలీలు తమ నివేదికలో తీవ్రంగా విమర్శించారు.

శాసనసభ్యులు పార్టీలు మార్చడానికి సంబంధించి కాంగ్రెసుపార్టీ ఇతరులపై నిందారోపణ చేయలేదని వారు అన్నారు. ఈ విషయంలో కాంగ్రెసు దోషి ఎంత మాత్రం కాదని వారు అన్నారు. కాని హరియానా సంఘటనలు మర్యాద వదిలేసి టివీ అదిగమించి పోయాయని, అందువల్ల వలోకాలకు, నీతిబాహ్యమైన పద్ధతులకు దిగజారి పార్టీలు మార్చడాన్ని గురించి తీవ్రంగా ఆలోచించాలని వారు తమ నివేదికలో పేర్కొన్నారు.

శాసనసభ్యులు పార్టీలు మార్చే అదానికి వాంది ప్రస్తావన చేసింది కాంగ్రెసు పార్టీయేననే విమర్శకు సమాధానంగా ఇది వరలో కాంగ్రెసేతర శాసనసభ్యులు కాంగ్రెసు పార్టీలో చేరారంటే వారు పదవులను గాని లేక పదవీపోయే మంత్రివర్గాన్ని రక్షించడానికి గాని లేక మరే ఇతర స్వలాభాలను ఆశించి గాని అటువంటి పనికి దిగలేదని వారు అన్నారు.

వారు అనాడు కాంగ్రెసులో చేరారంటే కాంగ్రెసు ద్వారా దేశానికి ఎక్కువ సేవ చేయవచ్చునని భావించడం వల్లగాక లేక అంతకు ముందు వారు ఉన్న పార్టీలు పెద్దాంతికంగాను, ఆదరణలోను వారిని వంచ్చి పరదలేక పోవడం వల్లగాని జరిగిందేనని వారు పేర్కొన్నారు.

శాసన సభ్యులు పార్టీలు మార్చి ఏర్పరచుకున్న కనీస కార్యక్రమం ఆధారంగానే ఎక్కువచోట్ల మిశ్రమమంత్రివర్గాలు ఏర్పడ్డాయని వారు అన్నారు.

ప్రస్తుత పరిస్థితులనుబట్టి దేశంలో పరిపాలనా సామర్థ్యం స్థాయి పెరిగడంగాని, దానిలో నీతాయితీ పెంపొందడంగాని జరగలేదని వారు తమ నివేదికలో పేర్కొన్నారు. ప్రజలలో భద్రతగాని, సరసమైన ధరలకు ఆహారధాన్యాలు దొరకగలవనే విశ్వాసంగాని లేకుండా పోయిందని వారు అన్నారు.

ప్రజలలో నిరాశ, నిస్పృహలు

ప్రజలలో నిరాశ, నిస్పృహలు ఏర్పడ్డాయని వారు నివేదికలో పేర్కొన్నారు. కాంగ్రెసుపార్టీ ఆత్మ విమర్శ చేసుకోవలసిన అవసరం వున్నమాట నిజమే అయినప్పటికీ ప్రత్యర్థిపట్ల ఉదారవైఖరిని అవలంబించాలనే దృష్టితో కాంగ్రెసేతర ప్రభుత్వాల బలహీనతలను వెలుగులోకి తీసుకొనిరాకుండా వుండకూడదని వారు అన్నారు.

ప్రజల ఆకాంక్షలు, అవసరాలను తీర్చడానికి కాంగ్రెసు పార్టీ ద్విగుణీకృతోత్సాహంతో కృషిచేయాలని వారు అన్నారు.

కాంగ్రెసు ఓటమికి కాంగ్రెసు వాదుల కృషి

అధికార కాంగ్రెసు అభ్యర్థులను ఓడించడానికి కొందరు కాంగ్రెసువారు చేసిన కృషిని వ్రస్తావించి, కాంగ్రెసు పార్టీలోని ముఠా రాజకీయాలు విద్రోహ స్థాయిని చేరుకున్నాయని వారు అన్నారు. ఇది తీవ్రమైన క్రమశిక్షణారాహిత్యం కిందికి వచ్చినప్పటికి దీనిని సరిదిద్దకపోవడంలో కొంత అశక్తత ఉన్నమాట నిజమేనని వారు అన్నారు.

ఇటువంటి కేసులకు సంబంధించి కొన్ని రాష్ట్రాలలో కొందరిమీద ఎ.ఐ.సి.సి. క్రమశిక్షణాధర్మతీర్పులున్నదని అయితే అన్నికోట్లా ఇది పాత్యపడిలేదని వారు తమ నివేదికలో వివరించారు.

స్పష్టంగా కనపడే సందర్భాలలో క్రమశిక్షణ చర్య తీసుకోవడం జరిగిందని, కాని ద్యావ్వు జరవలసి వచ్చినచోట, అట్టి చర్యతీసుకున్నందున కొన్ని దుష్పరిణామాలు కలుగగలవని భావించిన సందర్భాలలో ఎటువంటి చర్య తీసుకోకపడలేదని వారు అన్నారు.

శ్రీ ఎ. కె. గోపాలన్

కొచ్చిన్, జనవరి 7— మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ కేరళరాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శిగా శ్రీ ఎ. కె. గోపాలన్ నేడు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

ప్రస్తుత కార్యదర్శి శ్రీ సి. హెచ్. కన్నన్ పార్టీ సహాయ కార్యదర్శిగా వుంటారు.

మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఉన్నత సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది

గాంధీ టోపీ పోగొట్టుకొన్న శ్రీ బ్రహ్మానంద రెడ్డి

లాల్‌బహదూర్ నగర్, జనవరి 7— ఎప్పుడూ గాంధీ టోపీని వదలకుండా ధరించే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు టోపీలు ధరించని శ్రీ నిజలింగప్ప, శ్రీ కామరాజ్‌తోపాటు టోపీ లేకుండానే వున్నారు.

సికింద్రాబాద్ స్టేషన్ నుంచి గ్రీన్ లాండ్స్ గెస్ట్‌హౌసుకు వెళ్లే 13 మైళ్ళ మార్గంలో శ్రీ బ్రహ్మానందరెడ్డి కాంగ్రెసు నాయకులతో పాటు టోపీ లేకుండా అనుసరించారు.

అయితే, శ్రీ రెడ్డి ఉద్దేశ్యపూర్వకంగా ఈ పని చేయలేదు. కాంగ్రెసు నాయకులకు స్వాగతమివ్వడానికి వచ్చిన ఆశేష ప్రజానీకం మధ్య చిక్కుకొన్న శ్రీ బ్రహ్మానందరెడ్డి బయటపడే ప్రయత్నంలో ఈ టోపీ పోగొట్టుకొన్నారు.

మహా జనసందోహంలో చేరైపోయి కనబడకపోయిన శ్రీమతి నిజలింగప్ప, శ్రీమతి బ్రహ్మానందరెడ్డి గారలు స్టేషన్ బయటకు వచ్చేసరికి, తమకు కేటాయించిన కారు అక్కడ లేదు.

వారు తర్వాత మరొక కారులో శ్రీ నిజలింగప్ప విడిది అయిన గ్రీన్ లాండ్ కు చేరారు.

భారత ప్రభుత్వం బహిష్కరించిన పాక్ దౌత్యోద్యోగి

—అయూబ్—

ఫిరోజ్‌పూర్ పయనం

న్యూఢిల్లీ, జనవరి 7—పాకిస్తాన్ హైకమిషన్ కౌన్సిలర్ శ్రీ ఎం. ఎం. అహమ్మద్ పాకిస్తాన్ వెళుతూ నేటి ఉదయం ఇక్కడ నుంది ఫిరోజ్‌పూర్ వెళ్ళారు.

గూఢచారి కార్యకలాపాలలో పాల్గొంటున్నందుకు ఆయనను భారత ప్రభుత్వం బహిష్కరించింది.

ఢాకాలోని భారతీయ దౌత్యోద్యోగి ఓర్పూ స్వదేశం రాక

కలకత్తా, జనవరి 7—పాకిస్తాన్ ప్రభుత్వం బహిష్కరించిన ఢాకాలోని భారత హైకమిషన్ ప్రథమ కార్యదర్శి 24 పరగణాల జిల్లాకు హరిదాస్‌పూర్‌గుండా నేటి సాయంత్రం భారత భూభాగంలోకి ప్రవేశించినట్లు అధికార వర్గాలవారు చెప్పారు.

ఓర్పూను పాకిస్తాన్ ప్రభుత్వం నిన్న రాత్రి దేశంవదిలి వెళ్ళవలసిందిగా అదేశించింది.

భారతీయ దౌత్యోద్యోగికి హరిదాస్‌పూర్ గస్తీ కేంద్రం వద్ద ప్రభుత్వోద్యోగులు స్వాగతం చెప్పారు.

కాంగ్రెసునుంచి పంజాబ్ మాజీ ఎం. ఎల్. ఎ. రాజీనామా

మరి మూడు వందలమంది కార్యకర్తలతో సహా

అమృతసర్, జనవరి 7—పంజాబ్ అసెంబ్లీ మాజీ కాంగ్రెసు సభ్యుడు శ్రీ నారాయణ్‌సింగ్ బహదూర్‌పురి నేడు తాను, మరి మూడువందల మంది కాంగ్రెసు కార్యకర్తలు అమృతసర్ జిల్లా కాంగ్రెసు సంఘానికిచెందిన 25 వేలమంది ప్రాథమిక సభ్యులు కాంగ్రెసు పార్టి నుంచి రాజీనామా చేసినట్లు ప్రకటించారు.

ఇక్కడ ఒక సభలో ప్రసంగిస్తూ శ్రీబహదూర్ పురి కాంగ్రెసు "ప్రజాస్వామిక వ తిరేక, జాతీయ వ్యతిరేక, అధికార దాహంతో కూడిన రాజకీయవాదులు సంస్థ"గా అభివర్ణించారు.

తన భావి కార్యావరణను గురించి నిర్ణయించడానికి సీనియర్ సహచరులతో కూడిన అయిదుగురు సభ్యుల సంఘాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన ప్రకటించారు.

మొత్తం దేశానికి సెకులర్ విధానం అయిదవ ప్రణాళికాంతానికి పూర్తికాగల దని కేంద్ర మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు సూచించారు.

"దేశ వ్యవహారాలలో యువకులు మరింతగా చొరవ తీసుకోవాలి"

—ఇందిర, నిజలింగప్పల ఉద్బోధ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జనవరి 7—

దేశ వ్యవహారాలలో యువకులు మరింతగా చొరవ తీసుకోవాలని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి, కాంగ్రెసు అధ్యక్ష పదవికి ఎన్నికైన శ్రీ నిజలింగప్ప నేడు యువకులకు విజ్ఞప్తి చేశారు.

వీరిరువురూ ఇక్కడ బహిరంగ కార్యక్రమాలలో పాల్గొనడం ఇదే ప్రథమం.

ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెసు సదస్సును ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ప్రారంభోత్సవం చేస్తూ, యువకులు తమ కాలాన్ని ఆందోళనలు జరపడం ద్వారా వృథా చేయకుండా, బలించిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఉద్బోధించారు.

రానున్న రెండు, మూడేళ్ళలో యువకులు గొప్ప కృషి చేయవలసి వున్నదని ఆమె అన్నారు.

శాసనం వినాదాలు చేయడం ద్వారా గాని, ఆందోళన జరపడంద్వారాగాని అవకాశాలు లభ్యంకావు. ఇది బలహీనతకు చిహ్నమని, వ్యవస్థగా పనిచేయవలసివారే అల్లర్లకు ఒడిగడుతుంటారని ప్రధాని అన్నారు.

ఒకవైపున నిరుద్యోగ సమస్య వుండగా, మరొక వైపున కొన్ని నిర్దిష్టమైన ఉద్యోగాలకు బిగిన శిక్షణ పొందినవారు రావడం లేదని ప్రధాని అన్నారు.

ఈ సందర్భంలో విద్యా వ్యవస్థనే ప్రభుత్వం జాగరూకతతో పరిశీలించవలసి వుంటుందని ప్రధాని అన్నారు.

యువకులు తమనిద్దరను దేశ సమైక్యాన్ని పెంపొందించడానికి ఉపయోగించాలని ఆమె అన్నారు. దేశ సమైక్యానికి హాని కలిగితే, దేశం పురోగమించజాలదని శ్రీమతి ఇందిరా గాంధి హెచ్చరించారు.

దేశసేవలో యువకులకు అవకాశాలు కల్పించాలన్న సూచనను గురించి ప్రస్తావిస్తూ, అవకాశాలు ఒకరు ఇచ్చేవి కావనీ, వాటిని సృష్టించుకోవాలని ప్రధాని ఉద్ఘాటించారు.

ఇది వారి పనిని ఎంత సమర్థంగా చేయగల రన్న విషయంపై ఆధారపడి వున్నదని ఆమె అన్నారు.

కేవలం వినాదాలు చేయడం ద్వారా గాని, ఆందోళన జరపడంద్వారాగాని అవకాశాలు లభ్యంకావు. ఇది బలహీనతకు చిహ్నమని, వ్యవస్థగా పనిచేయవలసివారే అల్లర్లకు ఒడిగడుతుంటారని ప్రధాని అన్నారు.

యువకుల సమస్యలు

యువకుల సమస్యలను కాంగ్రెసు పార్టీ పూర్తిగా గుర్తించినదని. విద్యాభివృద్ధి జరుగుతున్నప్పటికి నిరుద్యోగ సమస్య పెరుగుతున్నదని శ్రీమతి గాంధి అన్నారు.

విద్యాభివృద్ధితో సమానంగా ఉద్యోగావకాశాలు పెరిగడం లేదని ఆమె అన్నారు.

అసమానతలవల్ల యువకులలో విరాళ విస్పృహలు ప్రబలుతున్నవని, అందువల్ల జాతీయతకు తొలగిందడానికి యువకులు జాతీయస్థాయిలో కృషి చేయాలని ప్రధాని ఉద్బోధించారు.

సూవెనీర్ విడుదల

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి సూవెనీరు విడుదల చేస్తూ దేశ వ్యవహారాలపై ఎక్కువ ఆసక్తి చూపాలని ఉద్బోధించారు.

సదస్సు ప్రారంభంలో యువజన కాంగ్రెసు కన్వీనర్ శ్రీ జైపాల్ రెడ్డి నాయకులకు స్వాగతం చెప్పారు.

పార్టీ, ప్రభుత్వాలలో ఏది ఎక్కువ?

లాల్‌బహదూర్ నగర్, జనవరి 7— పంచదార అత్యున్నతాధికారాలు కలవారే ప్రభుత్వంచేస్తుచేతలలో పని చేయవలసిందేనా?

భారత జాతీయకాంగ్రెసు 71వ మహాసభలకు దేశం అన్నిప్రాంతాల నుంచి ఇక్కడకు వచ్చిన ప్రతినిధులలో చాలామందిని ఈ ప్రశ్న అందోళన పడుతున్నది.

కాంగ్రెసు తీర్మానాలను పెక్కింటిని ప్రభుత్వం అమలుజరపలేదనే అసంతృప్తివల్ల ఈ ఆందోళన కలగుతున్నది.

గతంలో పార్టీ ఎక్కువగా చెప్పుతూ వచ్చిన పోషిస్తు విధానాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుజరిపిన తమ అధికార విధానాలలో ఇంకా చేవ ఉద్దేశం జరగలేదని ప్రతినిధులు భావిస్తున్నారు.

గత జనరల్ ఎన్నికలలోకోల్పోయిన పరపతిని తిరిగి సంపాదించి, కాంగ్రెసు మనగలగాలంటే, కేంద్రంలోను రాష్ట్రాలలోను ప్రభుత్వ విధానాలపై పార్టీ అజమాయిషీ, అదేశం అదికంగావుండాలని కొందరు ప్రతినిధులు అంటున్నారు.

పార్టీ విధానాలు, కార్యక్రమాలు నిర్ణీత వ్యవధిలో అమలుజరిగేటట్టు పార్టీ నివ్వబలసిన సమయం అనన్నమయినదని కొందరు అంటున్నారు.

కాంగ్రెసు శాసనసభా పార్టీలు సంస్థ విధానాల మధ్య సమన్వయపూర్వకమైన సంబంధాలు నెలకొని వుండడం అవశ్యమని కూడా భావించడం జరిగింది.

కాంగ్రెసు అధికారంలోవున్న రాష్ట్రాలలో ఏ. ఏ. ఏ. లు. శాసనసభాపార్టీలు పార్టీ విధానాల అమలులో అభివృద్ధిని పరిశీలించడానికి నెలకు ఒకసారి సమావేశం కావాలని కొందరు ప్రతినిధులు సూచించారు.

కేంద్రంలోను, రాష్ట్రాలలోను అధిష్ఠానవర్గం, శాసన సభ పార్లమెంటు మధ్య మరింత సమన్వయ సంబంధాలు నెలకొల్పడంలో కాంగ్రెసు కొత్త అధ్యక్షుడు చొరవ గైకొనాలని కూడా వివరించారు.

పంచ్ పునాది పటిష్టం చేయడానికి ప్రగతిశీల ఆర్థిక విధానాలను అమోదించి, అమలుజరపాలని యువకవర్గం నుంచి ఎక్కువ ఒత్తిడి వస్తున్నది.

పార్టీ విధానాలను సమర్థంగా అమలు జరపకుండా పంచ్ పు ఎంత పటిష్టం చేసినా అంతగా ప్రయోజనకారి కాలేదని కూడా భావించబడింది.

పెక్కు కాంగ్రెసేతర మిశ్రమ ప్రభుత్వాలు కకావికలయిపోతున్న దృష్ట్యా, కాంగ్రెసు నిర్మాణాత్మకమైన, పటిష్టమైన కార్యక్రమాలను కొనిరావాలని పెక్కుమంది సీనియర్ నాయకులు భావిస్తున్నారు.

ఆర్థిక విధానాలపై ఇది వరలో చేసిన తీర్మానాలను కాంగ్రెసు ప్రభుత్వాలు ఎంతవరకు అమలు జరిపినవో పరిశీలించే సమస్యను కొత్త అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప చేపట్టినట్టు తెలుస్తున్నది.

పశ్చిమ బెంగాల్‌లో రాజ్యాంగ ప్రతిష్టంభన

కొనసాగించడానికి ప్రతిపక్షాలు యత్నిస్తున్నటు కాంగ్రెసు వర్గాల భావన

లాల్‌బహదూర్ నగర్, జనవరి 7 — పశ్చిమ బెంగాలులో రాజ్యాంగ సంక్షోభాన్ని పొడిగించి, మధ్యంతర ఎన్నికలను దారితీసే పరిస్థితిని కల్పించడానికి కొన్ని ప్రతిపక్షాలు తీవ్రంగా కృషిచేస్తున్నాయని కొంత మంది సీనియర్ కాంగ్రెసు నాయకులు అభిప్రాయపడుతున్నారు.

కాంగ్రెసు మహాసభకు హాజరుకావడానికి ఇక్కడకు వచ్చిన ఈ నాయకులు దాకర్ హౌస్ మంత్రివర్గాన్ని కాంగ్రెసు పార్టి పూర్తిగా బలపరుస్తున్నందువల్ల రాష్ట్రంలో మధ్యంతరం ఎన్నికలు జరపాలనడంలో న్యాయం ఏమీ లేదని అనాయకులు చెప్పారు.

ప్రోగ్రెసివ్ డెమొక్రాటిక్ ఫ్రంట్‌తో కలసి కాంగ్రెసు పార్టి మిశ్రమ మంత్రివర్గం ఏర్పాటుచేసే సమస్యను స్థానిక కాంగ్రెసు నాయకులకు వదిలిపెట్టాలని కొంతమంది పశ్చిమ బెంగాలు కాంగ్రెసు ప్రతినిధులు అభిప్రాయపడుతున్నారు.

పార్టీ శాసన సభ్యులతో శ్రీ అతుల్య ఘోష్‌కు పూర్తి మెజారిటి కలదని అనుకుంటున్నారు.

అతుల్యఘోష్‌కు సభ్యత్వం సమస్య

పశ్చిమ బెంగాల్ పి. సి. సి. ఎట్టి సూచన చేయలేదట

లాల్‌బహదూర్‌నగర్, జనవరి 7— కాంగ్రెసు కొత్త వర్కింగ్ కమిటిలో శ్రీ అతుల్యఘోష్‌ను చేర్చుకోవాలని కోరుతూ ఎడిసీ కాంగ్రెసుకమిటీ ఒక తీర్మానాన్ని ఆమోదించినట్లు వచ్చిన వార్తలను పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు ప్రతాప్‌చంద్రచందరు నేడు ఖండించారు.

కాంగ్రెసు మహాసభకు హాజరుకావడానికి వచ్చిన సందర్భంలో శ్రీ అతుల్యఘోష్ మాట్లాడుతూ, ఈసమస్యనుగురించి చర్చించడానికి పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సమావేశం జరగలేదన్నారు.

సంస్థకు అతుల్యఘోష్ చేసిన సేవను, త్యాగాలను పరిగణనలో తీసుకోవలసిందని కాంగ్రెసు అధ్యక్షుడైన శ్రీ చందర్ అన్నారు.

నవ వధువువలె సజ్జితమైన ఆంధ్ర రాజధాని

హైదరాబాద్, జనవరి 7— కేంద్ర పరిపాలనపై ఒకప్రాయి తిరుగుబాటు ప్రయత్నం జరిగిన హైదరాబాద్ నగరం నేడు ఆంధ్రవధూటివలె సాంప్రదాయిక పద్ధతిలో అలంకరించుకొని జాతీయ కాంగ్రెసు నాయకులకు స్వాగతం యిచ్చింది.

రోజురోజుకు దిగజారుతున్న కాంగ్రెసు పరిస్థితిని మెరుగుపరచడానికి దోహదం చేసే చర్యలను గురించి పరిశీలించేందుకు వస్తున్న కాంగ్రెసు అగ్రనాయకులకు నేడు హైదరాబాద్ నగరంలో హృదయపూర్వక స్వాగతం లభించింది.

కాంగ్రెసు అధ్యక్షుడుగా ఎన్నికయిన శ్రీ నిజలింగప్పకు నేడు లభించిన అపూర్వ స్వాగతం, లోగడ అత్యున్నత పదవిలో కాంగ్రెసు వున్నప్పటి రోజులను గుర్తుకు తెచ్చింది.

దక్షిణ భారత దేశంలో వున్న రెండు కాంగ్రెసు ప్రభుత్వాలలో ఆంధ్ర ఒకటి. ఇక్కడ భాషా వివాద అత్యాచారాదాపు లేదు.

శ్రీ నిజలింగప్ప సమాలోచనలు

ఊరేగింపు అనంతరం శ్రీ నిజలింగప్ప తదితర కాంగ్రెసు అగ్రనాయకులతో సమాలోచనలు ప్రారంభించారు. కాంగ్రెసు మహాసభ తొలి దశ దాటితో నేడు ప్రారంభమైంది.

హైదరాబాద్‌లో కాంగ్రెసు వలంటీర్ల గౌరవ వందనం స్వీకరిస్తున్న శ్రీ నిజలింగప్ప

హైదరాబాద్‌లో 24 మంది అరెస్టు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 7— ప్రధాని ఇందిరాగాంధి విమానాశ్రయం నుంచి రాజభవన్‌కు వెళ్ళే మార్గంలో లకడీకాపూల్ వద్ద ప్రతిపక్షంవారు నిర్బంధాల ప్రదర్శన జరిపిన సందర్భంలో పోలీసులు 24 మందిని అరెస్టు చేశారు.

అబ్దుల్లా విడుదలతో తిరిగి సందిగ్ధ స్థితి

జనసంఘ్ అధ్యక్షుడు ఉపాధ్యాయ ప్రకటన

కాశ్మీర్ ప్రతిపత్తిలో ఎట్టిమార్పులను సహించబోమని హెచ్చరిక

పూనా, జనవరి 7— షేక్ అబ్దుల్లాను డిటెన్షన్‌నుంచి విడుదల చేయడంతో జమ్మూ-కాశ్మీర్ భవిష్యత్తుకు సంబంధించి అనిశ్చిత వాతావరణ పరిస్థితి మరొకసారి ప్రబలమవుతున్నటు జనసంఘ అధ్యక్షుడు శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ నిన్న ఇక్కడ అన్నారు.

ఇండియా ప్రభుత్వం కాశ్మీర్ విధానంలో ఎటి మార్పులేదని అయితే ఆ విధానానికి లోబడి అనేక మార్పులకు అవకాశం ఉన్నట్టు శ్రీమతి ఇందిరాగాంధి చేసిన ప్రకటన విచారకరమైనదని అయిన అన్నారు.

కాశ్మీరి వట్ల ఇండియా అనుసరించే విధానంలో ఇటి అస్పష్టత మూలంగానే దాని భవిష్యత్తు పట్ల అనిశ్చిత పరిస్థితి ఏర్పడిందని అయిన అన్నారు.

కాశ్మీర్ రాజ్యాంగ పరిస్థితికి సంబంధించి ఎదో మార్పు చేయడానికి అవకాశ ముందనే అనుమానం ప్రధాని ప్రకటనను బట్టి కలుగుతున్నదని అయిన అన్నారు.

కాశ్మీర్ రాజ్యాంగ పరిస్థితిలో ఎట్టి మార్పులను తలపెట్టినా తాము సహించబోమని జనసంఘం నాయకుడు హెచ్చరించారు.

జమ్మూ-కాశ్మీర్ ప్రభుత్వాన్ని ఉపక్షించి ప్రధాని షేక్ అబ్దుల్లాతో సంప్రతింపులు జరపడం రాజకీయంగా అవాంఛనీయమని. ముఖ్యంగా సాదిక్ ప్రభుత్వాన్ని కాను గుర్తించబోనని షేక్ ప్రకటించిన సందర్భంలో అది మరీ అవాంఛనీయమని శ్రీ ఉపాధ్యాయ అన్నారు.

ప్రెసిడెంట్ టిటో కాబూల్ పయనం

బెల్‌గ్రేడ్, జనవరి 7— యుగోస్లావియా ప్రెసిడెంట్ టిటో పతీ సమేతంగా నిన్న రాత్రి ఇక్కడనుంచి కాబూల్ వెళ్ళారు.

ఆయన అయిదు అఫిషియల్, ఆఫిషియల్ వేళాలలో వెంబడి జరుపబడిన పర్యటనలో అఫ్ఘనిస్తాన్ సందర్శన ప్రథమ ఘట్టం.

రాజు మహమ్మద్ జాహిర్ ఆహ్వానాన్ని పురస్కరించుకొని మార్షల్ టిటో అఫ్ఘనిస్తానను ప్రత్యేకంగా సందర్శిస్తున్నారు.

ముర్తార్జి దేశాయ్‌తో అబ్దుల్లా భేటీ

న్యూఢిల్లీ, జనవరి 7— షేక్ అబ్దుల్లా నేడు ఉపప్రధాని మొరార్జి దేశాయ్‌తో ఆయన విమ్రిసాలపాటు సమావేశం జరిపారు.

తమ సమావేశం కేవలం మర్యాదపూర్వకమైనదని తాము ప్రత్యేకమైన అంశాలపై చర్చలు జరపలేదని షేక్ అబ్దుల్లా విలేకరులకు చెప్పారు.

వర్గీకృత ప్రకటన

ప్రకటన

రూ 20/- వెలగల వాయిదా వడ్డీపై జేడీస్ & కెంట్స్ రోమర్, సాండర్ రిస్టు వాచీలు 25 జ్యూయల్స్, క్యాలెండరు, అందమైన డిజైను, వాటర్‌ప్రూఫ్ రూ 175/- ధర గలవి దొరకును. మీ అడ్రసు రిజిస్టరు చేయబడింది. Tajco(Aj-44)P.Box 1388 DELHI-6

ఇండియాకు పాకిస్తాన్ విరసన

న్యూఢిల్లీ, జనవరి 7— తమ దౌత్య కార్యాలయానికి చెందిన ప్రథమ కార్యదర్శిని బహిష్కరించడం "ప్రతికార చర్యగా" పాకిస్తాన్ హైకమిషన్ నిన్న రాత్రి ఇండియా ప్రభుత్వానికి అందజేసిన విరసన పత్రంలో అరోపించారు.

శ్రీ అహమ్మద్‌పై చేసిన అభియోగాలు నిరాధారమని కల్పితమని ఆ పత్రంలో పాకిస్తాన్ పేర్కొన్నది.

అమెరికాచే సర్వేయర్ -7 రోదసినౌక ప్రయోగం

కేప్ కెనెడీ, జనవరి 7— చంద్రమండలం పృష్ఠపూర్వోత్తరాలను తెలుసుకునే నిమిత్తం అమెరికా నేడు సర్వేయర్-7 రోదసీ నౌకను విజయవంతంగా ప్రయోగించింది.

చంద్రమండలానికి అమెరికా పంపిన మానవ రహితమైన రోదసీ నౌకలలో ఇదే చివరిది కాగలదు.

ఈ రోదసీ నౌకను చంద్రగోళంలోని పైకి నిలానికి ఉత్తరంగా నిమ్నోన్నతమైన పర్వత ప్రాంతంలో సురక్షితంగా దింపడం శాస్త్రజ్ఞుల ఆశయం.

కేప్ కెనెడీ స్థావరం నుంచి అట్లాస్-సెంటార్ రాకెట్ సహాయంతో ఈ కొత్త రోదసీ నౌకను ప్రయోగించారు. అది గమ్యాన్ని చేరడానికి 2 44, 360 మైళ్ళు ప్రయాణం చేయవలసి వున్నది.

ఈ రోదసీ నౌక తొలి పథం యాత్ర జయప్రదమైనట్లు జాతీయ రోదసీ పరిశోధన సంస్థ ప్రకటించి తెలియజేశారు.

సారనాథ్‌కు సిక్కిం ఛోగ్యాల్ ఆగమనం

వారణాసి, జనవరి 7— ఇక్కడి అయిదు మైళ్ళ దూరంలో వున్న సారనాథ్ బౌద్ధక్షేత్రాన్ని సందర్శించడానికి సిక్కిం ఛోగ్యాల్ శ్రీ పాల్డెన్ థోండప్ నామ్‌గ్యాల్ కలకత్తా నుంచి నేడిక్కడకు విమానంలో వచ్చారు. ఆయన ఇక్కడ ఒకరోజు వుంటారు.

ఈ సందర్భంలో సారనాథ్‌లో జరుగనున్న అఖిలభారత మహాబోధి సొసైటీ కార్యవర్గం సమావేశానికి ఆయన అధ్యక్షత వహిస్తారు. అనంతరం బుద్ధగయకు వెళ్ళడానికి ఆయన పూజలు పలువుతారు. తరువాత ఆయన పాటనాథ్‌లోని కుతూహలకరమైన కొన్ని ప్రదేశాలను సందర్శిస్తారు.

బాబ్ పూరీ విమానాశ్రయంవద్ద మహాబోధి సొసైటి ప్రతినిధులు ఆయనకు స్వాగతం చెప్పారు. సారనాథ్‌లో పలువురు విజిటర్లు, ప్రముఖ పౌరులు ఆయనకు స్వాగతం ఇచ్చారు.

గాంగటక్‌లో గురుగోవిందసింగ్ జన్మదినోత్సవం

గాంగటక్, జనవరి 7— గురుగోవిందసింగ్ జన్మదినోత్సవం నేడిక్కడ జరపబడింది. రంగబో ప్రాంతంలో కూడా ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పేరుక జరుపబడింది.

ఈ ఉత్సవాలలో పాల్గొన్న ప్రముఖులలో సిక్కిం. భూటానులలోని ఇండియా రాజకీయాధికారి శ్రీ ఎన్. బి. మేనన్ ఉన్నారు.

సహపంక్తి భోజనాలు, భక్తి గీతాల కార్యక్రమంలో ప్రధాన భాగాలుగా ఉన్నాయి.

హైదరాబాదు కాంగ్రెసు మహాసభలకు స్పెషల్ రైలులో వెడుతున్న శ్రీ నిజలింగప్ప, శ్రీ కామరాజ్ గర్లకు చీరాల స్టేషన్‌లో మునిసిపల్ చైర్మన్ శ్రీ వి. నాగేశ్వరరావు స్వాగతమిచ్చి నప్పటి దృశ్యం

ద్రవ్యోల్బణం పల్లె ఆర్థిక అస్థిత స్థితి

— కాంగ్రెసు కార్యదర్శుల వివరణ

హైదరాబాద్, జనవరి 6— రైతు ఆర్థికరంగంలో వచ్చిన మార్పు లన్నిటిలోను ఎక్కువ ఆందోళన కలిగించిన విషయం ద్రవ్యోల్బణ పరిస్థితులేనని కాంగ్రెసు మహాసభల ముందుంచిన నివేదికలో పార్టీ కార్యదర్శులు శ్రీ మణియన్, శ్రీ సాదిక్ అలీలు స్పష్టంచేశారు.

ద్రవ్యోల్బణ విధానాన్ని ఎదుర్కొనవలసిన అవసరం లేకపోయి వుండేదని వారు అభిప్రాయపడ్డారు. 1967 మే 31 తో అంతమైన సంవత్సరంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రిజర్వుబ్యాంకు 190 కోట్ల మొత్తమే ఋణాన్ని అందజేసింది. కాని అంతకు క్రితం సంవత్సరం అది 404 కోట్ల ఋణాన్ని అందజేసింది.

గత సంఘటనలనుంచి మనం నేర్చుకున్న ప్రధానమైన గుణపాఠాలు రెండు ఉన్నాయని వారు తమ నివేదికలో తెలియజేశారు. (1) సాధ్యమైనంత త్వరలో ఆహారధాన్యాలలోను, అత్యవసరమైన ముడి పదార్థాలలోను, దేశం స్వయం స్వావలంబన స్థితిని చేరుకోవాలి. (2) పారిశ్రామిక రంగంలో అత్మనిర్భరతను సాధించడానికి దేశం తన శక్తియుక్తులను వినియోగించాలి.

నివేదికలో మన ఎగుమతులు పోటీ పడి తట్టుకోవాలనే లక్ష్యంతో మనం రూపాయి విలువను తగ్గించామని అయితే తరువాత జరిగిన సంఘటనలనుబట్టి ఆ చర్య నివారదగ్గదైనదని వివరంగా వివరించినదని వారు అన్నారు. అశించిన ఫలితాలను సాధించడం అంతతేలికైన విషయంకాదని కనుగొనబడిందని ఆయన అన్నారు. గత కొద్ది సంవత్సరాలుగా అంతర్జాతీయ కంపెనీలో పోల్చినప్పుడు రూపాయి విలువ తీవ్రంగా పడిపోతున్నదని. కృత్రిమంగా కలిగిన పరిధేశ మారకం రేటు మన ఎగుమతులకు ప్రతిబంధకంగా తయారైందని వారు పేర్కొన్నారు.

ఆహారధాన్యాలతో పాటు అనేక వ్యవసాయోత్పత్తుల ధరలు పెరిగినందున తయారు చేయబడిన వస్తువుల ధరలు కూడా పెరిగాయని వారు తెలియజేశారు. ముడి సరకులు, వేతనాలు పెరగడం కూడా ఇందుకు ఒక కారణమని వారు తమ నివేదికలో పేర్కొన్నారు. రూపాయి విలువ తగ్గింపు కారణంగా విదేశాలనుంచి దిగుమతి చేసుకునే వస్తువుల ధరలు కూడ పెరిగిపోయాయని వారు అన్నారు.

ఉక్కు ఉత్పత్తి గత సంవత్సరం కంటే పెరగలేదని. రైళ్ళెంజిన్లు, ఉక్కు కర్మాగారాల నుంచి గరాకి లేకపోవడం వల్ల ఉత్పత్తి కూడా యథాస్థితిలోనే ఉన్నదని వారు తమ నివేదికలో తెలియ జేశారు. పారిశ్రామిక ఉత్పత్తులు మొత్తం మీద కొద్దిగా పెరిగినట్టు వారు అన్నారు.

మత కలహాలు

దేశంలో అక్కడక్కడ చెలరేగిన మత కల్లోలం దేశ రాజకీయ సౌష్ఠవానికి ఏర్పడిన దుర్గతి అని దీనికి సరైన మందు ఇంకా కనుగొనబడలేదని శ్రీయుతులు మణియన్, సాదిక్ అలీలు తమ నివేదికలో తెల్పారు.

దేశంలో ఏ పార్టీ కూడా మత కల్లోలాలను ప్రోత్సహించకుండా చూసే బాధ్యత ప్రభుత్వంమీద ఉన్నదని వారు అన్నారు. దేశంలో ఎక్కడో ఒకచోట ఒక అల్ప సమస్యను పురస్కరించుకొని చెలరేగిన మత కల్లోలం పల్వరంగా ఇతర ప్రాంతాలకు కూడా వ్యాపించి ప్రాణనష్టం, ఆస్తి నష్టం కలిగించుతున్నదని వారు తమ నివేదికలో పేర్కొన్నారు.

స్వరాజ్యం రాకముందు మత కల్లోలాలు ఎప్పుడు సంభవించినా, ఎక్కడి సంభవించినా అందుకు మనం విదేశ ప్రభుత్వాన్ని తప్పుపట్టేవాళ్ళమని. కాని ఇప్పుడు అందుకు మనమే బాధ్యులమని వారు అన్నారు.

మతకల్లోలాలు ప్రజాస్వామిక ప్రాథమిక సూత్రాలకు విరుద్ధమైగాక భారతీయ సంస్కృతికి పూర్తిగా వ్యతిరేకమని వారు అన్నారు.

కార్మిక వివాదాలు

బంధువు భూముల నుంచి శ్రమదానాలను తొలగించడంలో పోలీసుల్లను వినియోగించరాదని కేరళ ప్రభుత్వం సూచించినట్టు తిరువేంద్రంనాథ్ తెలియజేశారు.

అడిస్ అబాబాలో హంఫ్రీకి వ్యతిరేకంగా ప్రదర్శన

అడిస్ అబాబా, జనవరి 7— విద్యార్థి ప్రదర్శకులు అమెరికా ఉపాధ్యక్షులు హుబర్ట్ హంఫ్రీ అడిస్ అబాబా ఎథియోపియా విశ్వవిద్యాలయ సందర్శన కార్యక్రమాన్ని రద్దు చేసుకొనే విధంగా చేశారు.

అనేక వందలమంది విద్యార్థులు విశ్వవిద్యాలయం ఆవరణలో వియత్నాం యుద్ధ వ్యతిరేక పోస్టర్లతో ఊరేగింపు జరిపి ప్రెసిడెంట్ జాన్సన్ గడ్డికొమ్మను తగులబెట్టారు.

విద్యార్థి ప్రదర్శకులు రాజధాని నగరంలో కి ప్రవేశించకుండా వివారించడానికి పైకికలను వంపవలసి వచ్చింది.

కాంగోలో కిన్‌షాసాలో కూడా అమెరికా ఉపాధ్యక్షుని కారుపై విద్యార్థి ప్రదర్శకులు రాళ్ళు విసిరారు.

ఎమెనిలో తీవ్ర సంఘర్షణలు

200 మంది మరణం

ఏడెన్, జనవరి 7— ఎమెన్ రిపబ్లికన్ సేనలకు, శ్వేత జాతీయులైన కిరాయి సైనికుల వాయువ్యాన్ రాయలిస్టులకుమధ్య ఇటీవల జరిగిన రెండు భీకర సంఘర్షణలో దాదాపు 200 మంది మరణించినట్టు నిన్న సానా రేడియో వెల్లడించింది.

రహదారుల నిర్వహణకు పాల్పడినందుకు 16 మందిని విచారణ జరిపి, ఉరి తీసినట్టు కూడా రేడియో ప్రకటించింది.

ఈ సంఘర్షణలుగాని, ఉరితీతల అనులు గాని ఎప్పుడు జరిగినదీ రేడియో తెలియజేయలేదు. రిపబ్లికన్ సేనల నష్టాల గురించి కూడా రేడియో పేర్కొనలేదు. కాని తూర్పు ఎమెన్‌లో జరిగిన ఒక సంఘర్షణలో రిపబ్లికన్‌లకు మాత్రం ఎట్టి నష్టం కలుగకుండా 150 మంది రాయలిస్టులు మరణించినట్టు అది ప్రకటించింది.

సిమ్లాలో దట్టంగా హిమపాతం

కొన్ని చోట్ల మూడు అడుగుల మందం కురిసిన స్థితి

సిమ్లా, జనవరి 7— హిమాచల్ ప్రదేశ్‌లోని పలు ప్రాంతంలో నిన్న దట్టంగా మంచుకురిసింది.

నిన్న ఉదయంనుంచి ప్రారంభమైనహిమపాతం సాయంత్రం వరకు రెండు అడుగుల మందం పేరుకున్నది. మాబ్లో, కుఫ్రి, నరికండలలో మూడు అడుగుల మందం మంచుపడింది.

హిమపాతం అధికంగా వున్న కారణంగా హిందుస్తాన్ టిబెట్ రోడ్డుపై కలటాటాపాని, జంగ్ సిలాలకు మోటారు శకటాల రాకపోకలు అవరోధించబడినవి.

ప్రధాని ఇందిర ఒరిస్సా పర్యటన

భువనేశ్వర్, జనవరి 7— ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి జనవరి 16 వ తేదీన ఒరిస్సాను సందర్శించనున్నట్టు నేడిక్కడ తెలియవచ్చింది. ప్రధాని ఒరిస్సా పర్యటన కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం రూపొందిస్తున్నది.

ఢిల్లీలో సమితి వాణిజ్యం, అభివృద్ధి సమావేశాలు

తమకు న్యాయం చేకూరాలని పర్ధమాన దేశాలు పట్టుపట్టగలవట

న్యూఢిల్లీ, జనవరి 7— ఫిబ్రవరి ఒకటవ తేదీన ఇక్కడ ప్రారంభంకానున్న సమితి వాణిజ్యం, అభివృద్ధి సమావేశాలలో ప్రపంచంలో వర్ధమాన దేశాలన్నీ తమ సామూహిక ఆర్థికాభివృద్ధికి దోహదంచేసే విధానాన్ని సమర్థించాలని ఆమోదించేయడానికి గట్టి కృషి చేయాలంటి తెలుస్తున్నది.

ఈ సమావేశం ఎనిమిది వారాలపాటు కొనసాగుతుంది.

అంతర్జాతీయ ఆర్థిక సంబంధాలు ప్రస్తుతం కొనసాగుతున్న పద్ధతి పరిధిగా వర్ధమాన దేశాలకు చెందిన 100 కోట్లమంది ప్రజల నీతిగతులు హీనస్థితిలో ఉన్నాయి వర్ధమాన దేశాల ఆర్థికాభివృద్ధి సన్నని దేశాల ఆర్థికాభివృద్ధి దామాషాలో జరగడం లేదు అందుచేత రెంటికి మధ్యఉన్న వ్యత్యాసం పెరిగి పోతున్నది. ప్రపంచంలో ఉద్రిక్తతను అగ్గిరాజవకోగాని శాంతిని ఎరిక్షించడానికిగాని ఈ పరిస్థితిదోహదకారి కాదని వర్ధమాన దేశాలు అనేకం భావిస్తున్నాయి.

సంపన్న దేశాల తలసరి ఆదాయం ప్రతి సంవత్సరం 60 డాలర్లకు పెరుగుతుంటే వర్ధమాన దేశాల తలసరి ఆదాయం రెండు డాలర్ల మేరకే పెరుగుతుంది.

వర్ధమాన దేశాల ఎగుమతులు 1953 లో 27 శాతం వుంటే 1966లో 19.3 శాతానికి తగ్గిపోయాయి. 1953-54 1965-66 మధ్య సంపన్న దేశాల ఎగుమతులు 650 కోట్లకు పెరిగాయి. పోలిస్తే దేశాల ఎగుమతులు 1000 కోట్లకు పెరిగాయి. కాని వర్ధమాన దేశాల ఎగుమతులు 300 కోట్లు మాత్రమే పెరిగాయి.

త్వరలో పంజాబ్‌కు ఆరుగురు కొత్త మంత్రులు

పాట్నా, జనవరి 7— పంజాబ్ ముఖ్యమంత్రి సర్దార్ లక్ష్మణ్‌సింగ్‌గిల్ నేడిక్కడ విలేకరులతో మాట్లాడుతూ తమ రాష్ట్రంలో త్వరలోనే కొత్తగా అయిదు లేక అయిదు మంత్రులను నియమించవచ్చునని తెలియజేశారు.

మాజీ ఉపమంత్రి శ్రీ టి. జి. సింగ్, మాజీ ఉపమంత్రి శ్రీ శివచంద్ర, సర్దార్ సింగర సింగ్ ఒక కుటుంబానికి చెందినవారు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేయగలరని ఆయన అన్నారు.

యునైటెడ్ ఫ్రంట్ నుంచి మరికొందరు సభ్యులు చీలిపోయి, జనతా పార్టీలో కొన్ని వారాలలోనే చేరవచ్చు నని శ్రీ గిల్ అన్నారు.

కాంగ్రెస్ నాయకులకు స్వాగతం

(1 వ పేజీ తరువాయి)

హాల్ని అదుపులో పెట్టడంలో పోలీసులకు ఎంతో కష్టమయింది.

నాయకులకు మరింత దగ్గరగా వచ్చి వారిని చూడాలనే అభిలాషతో జనం ముందుకు త్రోసుకు వచ్చారు. హోమ్ గార్డ్స్, సేవాదళం వాలంటీర్లు ప్రజలను అదుపులో పెట్టడంలో విఫలమయారు.

గాంధి భవనం వద్ద శ్రీమతి రాధమ్మ బ్రహ్మానందరెడ్డి పూలమాలలను నాయకులకు సమర్పించారు.

కొన్ని ప్రాంతాలలో నాయకులపై గులాబీ పూలరేకులను కురిసించారు. పిల్లలు కాంగ్రెసు నాయకుల పట్ల తమ ప్రేమాభిమానాలను పూలమాలల సమర్పణం ద్వారా వ్యక్త పరచారు.

ప్రజల అభినందనలకు ముగ్ధులు నాయకులు ముఖశోభిత హస్తాలతో ప్రత్యభివాదాలు తెలిపారు.

"బ్యాంకులను జాతీయం చేయాలి" — శ్రీ మాలవీయ వాదం

లాల్ బహదూర్ నగర్, జనవరి 7— వాణిజ్య, వ్యాపారాలు, ప్రైవేటు బ్యాంకులు మొదలైన ఉత్పత్తి సాధనాలను జాతీయం చేయవలసిన అత్యవసరాధ్యత మన నాయకులమీద ఉన్నదని అట్టిబాధ్యతను వారు విస్మరించరాదని కాంగ్రెసు వామపక్షం నాయకుడు శ్రీ కె. డి. మాలవీయ హెచ్చరించారు.

కాంగ్రెసు మహాసభల సందర్భంలో ప్రచురించబడిన నూపెపిరిలో ఒక వ్యాసం వ్రాస్తూ అయిన పైవిధంగా అన్నారు. మన లక్ష్యం పోషలిజమని చెబుతూ మనం కొని ఆ లక్ష్యాన్ని కాలాలను మనం తప్పుదారి పట్టించుతామని అందుచేతనే నేడు అస్తవ్యస్త పరిస్థితి ఏర్పడిందని అయిన అన్నారు. కాబట్టి మనం ప్రజలను మభ్యపెట్టలేమని అయిన అన్నారు.

కాంగ్రెసు పార్టీ తన లక్ష్యాలను, ప్రజాస్వామ్య పోషలిస్టు క్రమాన్ని మరొకసారి నిర్వచించవలసి అయిన కోరారు. కాంగ్రెసు గుమస్తా అందుకు పిద్దగా లేకపోతే అది తనను తాను వంచించుకుంటున్నదని అయిన అన్నారు.

గౌరవనీయులైన కాంగ్రెసు పార్టీ నాయకులు ఈ పనియాలను పట్టించుకోకుండా పాత పిద్దాంతాలను పారాయణం చేస్తున్నందుకు శ్రీ మాలవీయ విచారం వ్యక్తంచేశారు. పదేళ్ళపాటు జరిగిన ప్రభావం క్రింద మనం మనకార్యక్రమాలను కొనసాగించడంలేదని కేంద్ర ఆర్థిక మంత్రి ఇటీవల చేసిన ప్రకటన తనకు విస్మయం కలిగించిందని శ్రీ మాలవీయ అన్నారు. కళ్ళకు కనపడే సత్యాన్ని ఎలాకాదనగలమని అయిన ప్రశ్నించారు.

కాంగ్రెసువాదుల కర్తవ్యం

శ్రీ కామరాజ్ ఉద్బోధ

లాల్‌బహదూర్‌నగర్, జనవరి 7. విచ్ఛిన్న కర శక్తులు తాకి సమైక్యతకు ప్రమాదకరంగా వున్నాయని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్ కాంగ్రెసు వాదులను హెచ్చరించారు.

71 వ కాంగ్రెసు మహాసభల సందర్భంలో ముద్రిస్తున్న బోవనీర్‌కు శ్రీ కామరాజ్ సందేశం పంపుతూ ఈ మహాసభ ప్రజలకు స్పష్టమైన మార్గాన్ని చూపించగలదనే ఆశ భావాన్ని వ్యక్తపరిచారు.

మత తత్వం, ప్రాంతీయ దురభిమానం ప్రమాదకరమైనవి. వాటిని ప్రతిఘటించాలని శ్రీ కామరాజ్ ఉద్బోధించారు.

కాంగ్రెసువాదులు ఆశయాలను విస్మరించి పనులను ఎదుర్కొనాలని అయిన అన్నారు.

దేశానికి కాంగ్రెసు సంస్థ సేవ అవసరమని మరొక ప్రత్యామ్నాయ సంస్థ దేశానికి నాయకత్వం వహించలేదనిఆయనఅన్నారు.

నెహ్రూ కలలుగన్న సోషలిజం స్థాపనకు కాంగ్రెసు వాదులు కృషి చేయాలని ఆయన అన్నారు.

గౌరిబిదనూరులో నేత్ర చికిత్స శిబిరం

హిందూపురం, జనవరి 7— మైసూరు రాష్ట్ర గవర్నరు శ్రీ జి. ఎస్. పాఠక్ రెండవ తేదీన కోలారు జిల్లాకు చెందిన గౌరిబిదనూరు "ఆదర్శ మహోన్నత పాఠశాల" ఆవరణంలో స్థానిక రోటరీక్లబ్ వారు వారం రోజులపాటు ఏర్పరుచిందనున్న "ఎద్దు కన్ను" డాక్టరు ఎస్. మోదీ ఉచితనేత్ర చికిత్సా శిబిరాన్ని ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి గాంధి పిది చెయిర్మన్, ప్రముఖ కన్నడ దిన పత్రిక సంపాదకులు శ్రీ ఆర్. ఆర్. దివాకర్ అధ్యక్షత వహించారు. తొలుత క్లబ్బు ప్రధాన కార్యదర్శి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎం. ఎ. శ్రీనివాస అయంగారి స్వాగతం పలికారు.

క్లబ్బు అధ్యక్షులు శ్రీ కృష్ణమూర్తి శ్రేష్ఠగవర్నరును ఇతర అతిథులను పువ్వు మాలలతో సత్కరించి స్వాగతం చెప్పారు. పెద్దలు పంపిన సందేశాలను స్థానిక కాలేజి ప్రిన్సిపాల్, క్లబ్బు ఉపాధ్యక్షులు శ్రీ భాగ్యాక్ చదివారు. ముఖ్యఅతిథి గవర్నరు మోదీ తమ ప్రసంగంలో ఈ కార్యక్రమానికి పూనికవహించిన రోటరీ క్లబ్బు సభ్యులను అభినందించారు. గవర్నరు ప్రసంగిస్తూ "పిల్లలను దేవాలయాలు పేదలను యాత్రా, రోటరీ సంస్థ సేవా సంస్థ అందులందరికీ మీపు కలిగించాలి. నేత్రదానం చేసిన వారినేనులు దేశంలో ఉన్నారు. నేత్రదాతలు ఎల్లప్పుడు పూజార్హులు డాక్టరు మోదీ రోజుకు 785 అపరేషన్లు చేసిన ఘట్టాలు ఉన్నాయి. ఈ మహాదాశయం చేపట్టిన రోటరీక్లబ్బు సభ్యులను అభినందిస్తున్నాను" అన్నారు

తమ అధ్యక్షోపన్యాసంలో శ్రీ దివాకర్ "సంయమనంతో యువకులు ప్రజాసేవకు పూనుకోవాలి. సమస్యల పరిష్కరణకై త్రికరణశుద్ధితో ప్రయత్నించాలి. విద్యార్థులు యువకులు దేశసేవకు పూనుకోవాలి." అన్నారు.

శిబిరం ప్రారంభోత్సవం రోజున డాక్టరు మోదీ గారి ఆధ్వర్యంలో 140 మైసూరు టుబాకో కంపెనీలో 70, మొత్తం 210 అపరేషన్లు చేశారు.

హైదరాబాద్‌లో నల్లజెండాల ప్రదర్శన

ప్రధాని రాక సందర్భంలో

"ఆంధ్రజ్యోతి" ప్రతినిధి

హైదరాబాద్, జనవరి 7— పోలీసులు ముందుగా కనిపించని నిశ్శబ్ద నిర్వాలు గైకొన్నప్పటికి లక్డీకాపూల్ వద్ద ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి రాజభవనంకు వెళ్ళేదారిలో ప్రతిపక్షీయులు నల్లజెండాల ప్రదర్శన జరిపారు.

నల్లజెండాల ప్రదర్శన జరిగినప్పుడు ప్రధాని తోటాటు ముఖ్యమంత్రి కూడా ఓపెన్ కారులో వున్నారు.

ఆ ప్రాంతంలో గుమికూడిన ప్రజలు భిన్న నినాదాలను చేశారు. "ఇందిరాగాంధి జిందాబాద్". "ప్రజాస్వామ్యాన్ని రక్షించగల ఏకైక పక్షం కాంగ్రెసు ఒక్కటే" అని నినాదాలు చేయగా ప్రతిపక్షీయులు ప్రభుత్వాన్ని విమర్శిస్తూ నినాదాలు చేశారు దరలను అదుపులో పెట్టడంలో ప్రభుత్వం విఫలమైందని ప్రతిపక్షీయులు నినాదాలు చేశారు.

ఎత్తిన బెంగాల్ మంత్రివర్గాన్ని రద్దు చేయడాన్ని విరసిస్తూ కూడ నినాదాలు చేశారు.

లాఠీ ఛార్జి

నల్లజెండాల ప్రదర్శన సందర్భంలో పోలీసులు లాఠీచార్జి చేశారు. లాఠీచార్జిలో అనేకమంది గాయపడ్డారు. పోలీసులు అనేక మందిని అరెస్టుచేసి వ్యాన్‌లలో తీసుకెళ్ళారు.

అరెస్టయినవారిలో కాసనమండలపక్షుడు శ్రీ మఖదూం మొహియుద్దీన్. కాసన పక్షుడు శ్రీ ఒలాని, ముగ్గురు కార్పొరేటర్ పక్షుడు శ్రీ దేవేంద్రపురి గోస్వామి, శ్రీ లక్ష్మీదాస్ కూడా వున్నారు.

ప్రధాని కారు రావడంతోనే ప్రతిపక్ష నాయకులు కోపంతో అకస్మాత్తుగా ముందుకు త్రోసుకు వచ్చారు. వారి జేబులలో దాచి వుంచిన నల్లజెండాలను తీసి ప్రదర్శన జరిపారు.

సిద్దిపేటలో సాహితీ వికాసమండలి

చతుర్థ వార్షికోత్సవం

సిద్దిపేట, జనవరి 7 — మెదక్ జిల్లా సిద్దిపేట సాహితీ వికాస మండలి చతుర్థ వార్షికోత్సవం ఇటీవల డాక్టరు దివాకర్ల వెంకటావధాని అధ్యక్షతన జరిగినది. కార్యక్రమం శ్రీ డి. గోపాలకృష్ణ ప్రార్థనతో ప్రారంభమైనది. మండలి అధ్యక్షులు శ్రీ వెమిగంటి నరసింహాచార్యులు సదస్యులకు స్వాగతం చెబుతూ సాహితీ వికాసమండలి చేస్తున్న కృషిని వివరించారు. శ్రీ కె. వి. రామనాచార్యులు ప్రముఖులు మంచి పద్యాన వందేళ్లలను వివరించారు. కార్యదర్శి శ్రీ వేంకటరామయ్య వార్షిక వివేదికను చదివారు.

పద్యాలను శ్రీ వేంకటావధాని శ్రీ కృష్ణమాచార్య శతావధాని రచించిన "స్తుతిగీతములు". శ్రీ హరిపురం వేంకట రామయ్య రచించిన "సందారి" గ్రంథాలను ఆవిష్కరించారు.

శ్రీ శేషవసంతం నరసింహశాస్త్రి "వసుధరిత"లో పరిచయ వ్యాసాలను, శ్లేష తమక్కాలను బోధనాంగా ఎవరిపరం దాయి. గ్రంథకర్తలైన శ్రీ కృష్ణమాచార్య శతావధాని, శ్రీ వేంకటరామయ్యను, ముఖ్యులయిన శ్రీ అవధాన శ్రీయుతులు శేషవసంతం నరసింహశాస్త్రి, అరిపిరాల, గం. టూపు శేషాచార్య, ప్రభృతులు గోపాల కృష్ణమూర్తి మండలి ఏటిని సన్మానించారు.

శ్రీ పి. వి. రాజేశ్వరరావు అధ్యక్షతన సాహితీగోష్ఠి జరిగింది.

శతావధాని శ్రీ కృష్ణమాచార్యులు అధ్యక్షతన కవిసమ్మేళనం కూడా జరిగినది. సమ్మేళనంలో సర్వశ్రీ వేంకటావధాని, శేషవసంతం నరసింహశాస్త్రి, అరిపిరాల పక్షం. శేషేంద్రశర్మ, ముదిగొండ వీరభద్రయ్య, కె. ఎం. రామచార్యులు, అష్టకాల నరసింహారావు, కె. రాజయ్య, తుక్రవర్తుల వేదాంతాచార్యులు, జి. లక్ష్మీనరసింహశర్మ, కె. రంగాచారి, డి. చారిండ్ర, పమ్మరాజు లింగం మొదలైనవారు స్వీయకవితలను వివిపించారు.

మధ్యాహ్నం సర్వసభ్య సమావేశం శ్రీ కె. రాజయ్య సమావేశకులుగా మంచిని ఎన్నికలు జరిగి, ఈ కింది కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు: అధ్యక్షులు: శ్రీ వేమిగంటి నరసిం హాచార్యులు, ఉపాధ్యక్షులు: శ్రీ కె. వి. రామనాచార్యులు. శ్రీ వి. రామచంద్రం, కార్యదర్శి: శ్రీ హరిపురం వేంకటరామయ్య, సంయుక్త కార్యదర్శులు: శ్రీ కె. రాజయ్య, శ్రీ పి. ఎం. బ్రహ్మయ్య, కోశాధికారి: శ్రీ కె. తుండ్రమోళి

కార్యవర్గం సభ్యులు: సర్వశ్రీ వి. సత్యనారాయణస్వామి, ఎస్. వెంకటేశ్వరరెడ్డి, కె. యాదగిరి, నరసింహారావు, తుమ్మూరి బాలరాజు, ఆర్. పల్లోం, జి. వెంకట్రామశర్మ, డి. నరసింహచార్యులు, కె. సరసారెడ్డి, పద్మనాభశర్మ, ఎం. జగన్నాథం, సి. వెంకట్రామశర్మ, ఎం. నరసిమ్మయ్య, కె. ఎం. సతినాథ్, ఐ. కృష్ణారెడ్డి.

UNION PUBLIC SERVICE COMMISSION

Advertisement No. 1

Applications are invited for undermentioned posts. Age as on 1.1.68 must be within the prescribed age limits but is relaxable for Government servants except where otherwise specified. Upper age limit relaxable up to 45 years for displaced persons from East Pakistan who migrated on or after 1.1.64 and repatriates from Burma and Ceylon who migrated on or after 1.6.63 and 1.11.64 respectively. Upper age limit relaxable by five years for Scheduled Castes and Scheduled Tribes candidates. No relaxation for others save in exceptional circumstances and in no case beyond a limit of three years. Qualifications relaxable at Commission's discretion in case of candidates otherwise well qualified. Higher initial pay may be granted to specially qualified and experienced candidates except where otherwise specified.

Particulars and application forms obtainable from Secretary, Union Public Service Commission, Post Box No. 186, New Delhi. Request for forms must specify name of post, advertisement number and item number and should be accompanied by self addressed unstamped envelopes for each post at least of size 23 x 10 cms. indicating thereon name of post for which forms are required. Commission may remit fee in the case of genuinely indigent and bonafide displaced persons from East Pakistan who migrated on or after 1.1.64. Separate application with separate fee required for each post. Candidates abroad may apply on plain paper if forms are not available and deposit fee with local Indian Emb

హానోయ్ ప్రతిపాదన చిత్తశుద్ధి పూర్వకమనే తెలిసినతర్వాతనే నిర్ణయం

—వియత్నాంపై జాన్సన్ వైఖరి

వాషింగన్ జనవరి 7—

వియత్నాం యుద్ధం శాంతియుత పరిష్కారానికి దోహదకరం కాగల చర్చలు జరిపే అవకాశం వున్నదని దృఢంగా నమ్మకం కలిగినప్పుడే ఉత్తర వియత్నాంపై విమాన దాడులను నిలిపి వేయడానికి ప్రెసిడెంట్ జాన్సన్ నిర్ణయించుకొనగలరని అభిజ్ఞ వర్గాలు తెలియజేశాయి.

ఈ దృష్టితోనే శాంతి చర్చల విషయమై హానోయ్ చేసిన కొత్త ప్రతిపాదన అంతర్యాన్ని తెలుసుకొనడానికి అమెరికా తన దౌత్యమార్గాల ద్వారా విచారణలు జరుపుతున్నట్టు ఈ వర్గాలు పేర్కొన్నాయి.

హానోయ్ శాంతి ప్రతిపాదన చేసిన మరుక్షణం నుంచి ప్రెసిడెంటు జాన్సన్ పై దేశీయ, విదేశీయ వర్గాల ద్వారా ఉమ్మడి దాడులను నిలువుదల చేయాలన్న ఒత్తిడి తీవ్రతర మౌతున్నది.

తన పై విమానాల దాడులను బేషరతుగా ఆపుల చేసిన పక్షంలో శాంతి చర్చలకు తాను సంసిద్ధం కాగలనని ఉత్తర వియత్నాం ప్రకటించింది.

అయితే, ఈ విషయమై అత్యంత జాగరూకతతో వ్యవహరించాలని ఉన్నత స్థాయి వర్గాలు తెలియజేశాయి. దౌత్య సంబంధాలకు ప్రెసిడెంట్ జాన్సన్ సూచించారు.

హానోయ్ సూచనను అంగీకరిస్తే, విమాన దాడుల నుంచి ఉత్తర వియత్నాం పూర్తిగా విముక్తమై, ఎదురు దాడులు వాగిందడానికి అవకాశమిచ్చినట్టు కాగలదని వారు సందేహాన్ని వెలిబుచ్చారు.

హానోయ్ చేసిన శాంతి ప్రతిపాదన చిత్తశుద్ధి పూర్వకమైనదో, లేక ప్రచార పరమైనదో దౌత్య మార్గాల ద్వారా తెలుసుకొనడానికి అమెరికా నిపుణులు ప్రయత్నిస్తున్నారు.

ప్రజల నుంచి దౌత్య ప్రతినిధులు నుంచి ఎంతగా ఒత్తిడి వచ్చినప్పటికీ దానికి లక్ష్యపెట్టక, అమెరికా తొలుత ప్రయోజనాలను దృష్టిలో వుంచుకొనే ప్రెసిడెంట్ జాన్సన్ ఈ విషయమై నిర్ణయం తీసికొనవలసిన ప్రతిపక్ష వర్గాలు పేర్కొన్నాయి.

హానోయ్ ప్రకటన వెలువడగానే పార్టీ కార్యదర్శి, ఇండియాల సమీపంగా పెరిగ దేశాలు విమానాల దాడులను నిలుపుదల చేయవలసిందిగా ప్రెసిడెంట్ జాన్సన్‌ను కోరాయి.

హానోయ్ వ్యాఖ్య

న్యూయార్క్, జనవరి 7— వియత్నాంలో జరుగుతున్న సంఘటనలు ప్రస్తుతం అత్యంత అస్థిరమైనవి, సున్నితమైనవి అని హానోయ్ వ్యాఖ్యానించారు.

శాంతిగాని, వినాశంగాని ప్రస్తుత పుటంలో తీసికొనగల దర్శనపై ఆధారపడి వుండగలదని ఆయన అన్నారు.

అధికార భాషా బిల్లు వల్లనే దేశంలో అల్లర్లు

రాష్ట్ర స్వతంత్ర పార్టీ కార్యవర్గం విమర్శ

విజయవాడ, జనవరి 7—అధికార భాషా బిలును, తీర్మానాన్ని ఆమోదించడం వల్లనే ఇటీవల దేశంలో భాషా సంబంధమైన అల్లర్లు జరిగినవని ఆంధ్రప్రదేశ్ స్వతంత్ర పార్టీ రాష్ట్ర కార్యవర్గం ఒక తీర్మానంలో విమర్శించింది.

దేశ సమైక్య ప్రయోజనం దృష్ట్యా రాజ్యాంగాన్ని తగిన విధంగా సవరించాలని వారు తీర్మానంలో కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

1967 భూమికిస్తు హెచ్చింపు చట్టం 1962 చట్టం కంటె కూడా తీవ్రమైనదనీ, అది రాజ్యాంగ విరుద్ధమైనదనీ మరొక తీర్మానంలో కార్యవర్గం తీవ్ర "దృష్టి పాయిన్ని" వెలిబుచ్చింది.

కమిత హైకోర్టులో రిట్ దరఖాస్తులను దాఖలు చేయవలసిందిగాను, ఈ "చట్ట విరుద్ధమైన శాసనానికి" వ్యతిరేకంగా స్వాతంత్ర్యప్రాప్తి సాగించే ఆందోళనను బలపరచాలని రైతులను విజ్ఞప్తి చేశారు.

ఉత్పత్తిదాయకమైన ఇరిగేషన్ ప్రాజెక్టులు

డాక్టర్ కె ఎల్. రావు వివరణ

రాయపూర్, జనవరి 7 — ప్రస్తుతం దేశంలో ఉన్న రకిణ ఇరిగేషన్ ప్రాజెక్టులను ఆహార కొరతను తీర్చడానికి ఉత్పత్తి దాయకమైన ప్రాజెక్టులుగా అభివృద్ధి చేయాలని కేంద్ర ఇరిగేషన్ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నిన్న ఇక్కడ అన్నారు.

హైదరాబాద్ వెడుతూ ఇక్కడ కొద్ది సేపు ఆగిన సందర్భంలో రకిణ ఇరిగేషన్ పద్ధతులవల్ల ఎకరానికి 600 పౌండ్ల ధాన్యం వండితే, ఉత్పత్తి ఇరిగేషన్ క్రింద ఒక టన్ను (2240 పౌండ్ల) ధాన్యం ఉత్పత్తి కాగలదని డాక్టర్ రావు అన్నారు.

కొత్త పథకాలను చేపట్టడానికి బదులు ఇప్పుడున్న పథకాలను ఉత్పత్తిదాయకమైన పథకాలుగా మార్చడానికి కృషి జరుగుతుందని ఆయన అన్నారు.

నర్మదా, కృష్ణా నదీజలాల వివాదాన్ని గురించి అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఈ సంవత్సరాంతంలోగా అవి పరిష్కరించవ లసినవనే అభిప్రాయాన్ని కేంద్ర మంత్రి వ్యక్తం చేశారు.

ఈ వివాదాల పరిష్కారానికి ఒక ట్రిబ్యునల్‌ను వేసే అవకాశం ఉన్నప్పటికీ, అటువంటి అవసరం ఉండకపోవచ్చునని ఆయన అన్నారు.

ఇటువంటి వివాదాలకు సంబంధించి మనం జాతీయ దృక్పథాన్ని అవలంబించేటట్లయితే అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని కనుగొనడం అసాధ్యం ఎంతమాత్రం కాదని ఆయన అన్నారు.

సినిమా టు డు

శ్రీ కె. బి. కొటేలింగం అకాల మరణం

విజయవాడ, డిసెంబర్ 7—

సినీనటుడు, డాన్సుమాస్టరు శ్రీ కె. బి. కొటేలింగం జనవరి 1 వ తేదీన విజయవాడ గవర్నమెంటు ఆస్పత్రిలో అకాల మరణం చెందారు. ఈయన నాయికుడా, పెళ్లిచేసిచూడు, మాయాబజార్, పెద్దమనుష్యులు, ఏడిపిజం, ముద్దబంధిత సినాయక, చంద మొదలైన అనేక చిత్రాలలో నటించారు.

ఈయన వయస్సు 30 సంవత్సరాలు.

పౌల్ట్రీ బీడర్సు అసోసియేషన్

తాడేపల్లిగూడెం, జనవరి 7—పశ్చిమ గోదావరి జిల్లా పౌల్ట్రీ బ్రీడర్సు అసోసియేషన్ తణుకులో ఏడాదికి చివరిసారిగా ఇక్కడ ఏర్పరుచుకున్నవలసిన కనీస ధరలకు లను అనివార్య కారణాలవల్ల పాటించలేకపోయారు. తిరిగి ఎప్పుడు విధించేదీ చివరి నిముసముదాగ ప్రకటించగలమని అధ్యక్షులు శ్రీ టి. మంగరాజు ప్రకటించారు.

స్కూల్ టీచర్లకు ఉద్యోగులకు హిందీలో బోధించడానికి ఒక పథకాన్ని అమలుపరచాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పించినట్టు అడుపేంద్రం వార్త.

వర్కింగ్ కమిటీ సమావేశం

(1 వ పేజీ తరువాయి)

వర్కింగ్ కమిటీ సమావేశం అధ్యక్షత వహించిన శ్రీ నిజలింగప్ప, ఎదుట నుంచి సమస్యలన్నిటిని శ్రీ కామరాజ్‌తో సహా సీనియర్ నాయకులు జవాబిస్తున్న గ్రీన్‌లాండ్ గెస్టహౌస్‌లో జరిగింది.

కొత్త తీర్మానం కేవలం రాజకీయ సమస్యలను సంబంధించినదిగా వుండాలని పని శ్రీ నాథక్ అభిప్రాయపడినారు.

పెద్ద కాంగ్రెసేతర రాష్ట్రాలలో ప్రతి ఎకింగ్ వుండాలన్న కాంగ్రెసుకార్య వహించవలసిన బాధ్యత స్వేచ్ఛనిస్తే అక్కడ ఇవ గురుపతి శ్రీ పాటిల్ అభిప్రాయ పడినారు. ఇదే ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ముసాయిదా ప్రధాన లక్ష్యం కాంగ్రెసేతర మంత్రివర్గాలు పతనమైనప్పుడు తీసుకోవలసిన పెద్ద ప్రాంతాలలో శాంతి, భద్రతల పరిస్థితికి ప్రమాదకారిగా తలెత్తుతున్న లోపాలను సంబంధించినదని ఆయన అన్నారు.

సంస్థ వ్యవహారాలు

వర్కింగ్ కమిటీ సమావేశంలో సంస్థకు సంబంధించిన విషయాలు చర్చకు కూడా వచ్చినవని ఆయన అన్నారు.

వార్డు ఎదుర్కొంటున్న సమస్యలను ఏ విధంగా పరిష్కరించాలో ఎకీభవించడానికి ఒక సంప్రదాయ వియమించాలన్న అభిప్రాయాన్ని ఎదురుచూ వెలిబుచ్చినట్టు కొన్ని ప్రశ్నలకు శ్రీ నాథక్ అభి సమాధానం చెప్పారు.

"భాషా సమస్య పై తీర్మానాలు వుండబోవు"

భాషా సమస్యపై ఎట్టి తీర్మానాలు వుండబోవని కూడా ఆయన స్పష్టంచేశారు.

ఇటీవల కోయంబత్తూరులో సంభవించిన దూకుడుకు కొద్దిమాత్రం ఉరిస్థాలో న ప్రదర్శించిన తమిళ యువకుల వంటి ప్రక్రియ విద్యార్థులు ఒక తీర్మానాన్ని కమిటీ ఆమోదించ లేదని ఆయన అన్నారు.

భాషా సమస్యను గురించి శ్రీ కామరాజ్, శ్రీ ఎస్ నిజలింగప్పల సూచనలు-ధారలు, అయితే ప్రధాన తొక్కించేసుకొని ప్రస్తుతానికి భాషా విషయంలో ఎట్టి మార్పులు జరిగిరాదన్న అభిప్రాయాన్ని పునరుద్ఘాటించారని తెలియవచ్చింది.

పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాలలో మైనారిటీ ప్రతుత్వాలను కాంగ్రెసు పార్టీ బలపరచడం, మిశ్రమ మంత్రివర్గాలను ఏర్పాటును గురించి కొద్దిమంది పక్షులు ప్రస్తావించారని. అయితే ఈ విషయాన్ని వార్తమెంటరీ బోర్డు నిర్ణయానికి వదిలి వేయడం జరిగినదని తెలుస్తున్నది.

కాంగ్రెసేతర రాష్ట్రాలలో శాంతి, భద్రతల పరిస్థితి నానాటికి అధ్వాన్నంకావడం పట్ల ఎదురుచూ సక్షులు ఆందోళన వెలిబుచ్చినట్టు తెలుస్తున్నది.

ముసాయిదా తీర్మానాన్ని రెండుగా విభజించాలని శ్రీ పాటిల్ సూచించారు.

కాంగ్రెసేతర ప్రభుత్వాల విషయంలో ప్రత్యేకంగా తీర్మానం వుండాలన్న సూచనను ఎక్కువ చర్చ లేకుండానే పక్షులు ఆమోదించారు.

కాంగ్రెసు వర్కింగ్ కమిటీలో యువతరానికి ప్రాధాన్యం

—సోషలిస్టు ఘోరం సూచన

లాల్‌బహదూర్ నగర్, జనవరి 7—

సోషలిస్టు సిద్ధాంతాన్ని విశ్వసించే, 50 సంవత్సరాల లోపు వయసు గల వారిని కొత్త వర్కింగ్ కమిటీలో సగం మంది పక్షులను నియమించాలని కాంగ్రెసు అధ్యక్షుడుగా ఎన్నికయిన శ్రీ నిజలింగప్పకు కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీలోని "యంగ్ టర్క్స్" నేడు విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెసు పోషకుడు ఘోరం అధ్యాపన ఏర్పాటు చేసిన పత్రికా గోష్ఠిలో ఈ విషయం వెల్లడయింది. అయితే రెవు విడ శ్రీ నిజలింగప్పను కలవకుండా తమ సూచనను తెలియజేయగలరు. ఈ సమావేశ అనంతరం కాంగ్రెసు వర్కింగ్ కమిటీ-జరిగే ఎన్నికలలో పోటీచేసిన లేదనే వారు నిర్ణయించు నగలరు.

పార్లమెంటు పక్షుడు శ్రీ మోహన్ ధారియా మాట్లాడుతూ పోషకులంటే పక్షాలలేవి కాంగ్రెసు నాయకులను తమ వర్గం అమోదించదని. అ దే విధంగా దళసూత్రి పథకం పట్ల, బ్యాంకుల జాతీయకరణ పట్ల పక్షాలలేవి వారిపట్ల కూడా తమకు నానాటూతి లేదని అన్నారు.

తమ సూచనను శ్రీ నిజలింగప్ప ఆమోదించిన ఎడలో తమ తరువు వర్కింగ్ కమిటీకి శ్రీ మోహన్ ధారియా, శ్రీ చంద్రశేఖర్, శ్రీ భగవత్ ఝా ఆజాద్, శ్రీ హెచ్. డి. మాలవీయ, శ్రీ కె. వి. రఘువంతరెడ్డిని తిసుకోనవలసిందిగా పక్షులు తెలియజేశారు.

ఉపాధ్యాయ పరిషత్తు

కడప, జనవరి 7— ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ పరిషత్తు కొత్త వర్గం, ప్రస్తుత సమావేశాలు తొమ్మిది ఎదుట తమ లక్ష్యాలను ఎజండాలు ప్రకటించారు. జరుగు తాయని అధ్యక్షుడు శ్రీ పి. భుజంగరావు తెలియచేశారు.

ఎల్. ఐ. సి. నుంచి పదిలక్షల అప్పు

—కాకినాడ కౌన్సిల్ తీర్మానం

కాకినాడ, జనవరి 6— స్థానిక పురపాలక సంఘం సమావేశం ఇటీవల చెయిర్మన్ శ్రీ పుట్టా వెంకటరమణమూర్తి అధ్యక్షతన జరిగినది.

సమావేశంలో పురపాలక సంఘం అధ్యక్షులు వెంకటరమణమూర్తి ప్రసంగిస్తూ, పట్టణంలో నీటి ఎద్దడి ఎక్కువ అవుతుందని, దానిని నివారణకు జగన్నాథపురంలో ఒకటి, పాత కాకినాడలో ఒకటి హైలెవెల్ బావులను తవ్వవలసిన, మరియు చెరువు ఆవరణలో పీల్ టెక్ కట్ట వేయవలసిన, ఇందుకు డీపీఆర్ భీమా సంస్థనుంచి పది లక్షల రూపాయలు ఋణం తీసుకోవలసిన చెప్పారు.

ఈ మేరకు ఆయన ప్రతిపాదించిన తీర్మానాన్ని కౌన్సిల్ ఆమోదించినది.

శ్రీ దేముడు అప్పాయి రాక

కాకినాడ, జనవరి 7— మొన్న నాథక్ జగన్నాథపురం సుబ్రహ్మణ్యస్వామి ఆలయానికి శ్రీ వెంకటేశ్వర్లుమి వర ప్రసాదిగా భావిస్తున్న శ్రీ దేముడు అప్పాయి పచ్చేసిన సందర్భంగా బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ఆనమండలి పక్షులు శ్రీ పైడా వెంకట నారాయణ అధ్యక్షత వహించారు. పురపాలక సంఘం అధ్యక్షులు శ్రీ పుట్టా వెంకటరమణమూర్తి ప్రారంభం ఏలిన వ్యక్తులని పరిచయం చేశారు. శ్రీ వి. వి. ఎస్. పాత్రుడు భక్తి, ప్రేమ మార్గం గురించి ప్రసంగించారు.

శ్రీ దేముడు అప్పాయి ప్రసంగిస్తూ, భక్తి, ప్రేమ మార్గాలద్వారానే మోక్షం సులభ సాధ్యమని, కలికాలంలో శ్రీ వెంకటేశ్వర స్వామి నామ జపమే మానవజాతికి రక్షణో పాయమని అన్నారు.

వేలాది భక్తుల సమక్షంలో ఆయన సంకల్ప బలంతోనే ఇంధనాలని సృష్టించి భక్తులకు పంచారు. అంతకుముందు శ్రీ పైడా సత్యనారాయణమూర్తి జమీందారు ఇంటివద్ద నుంచి లింగాన్ని నోటినుంచి తీసి భక్తులకి ఇచ్చారు.

పిరంగిపురం సమితిలో రహదార్లు

అభివృద్ధికి బడ్జెట్టులో రు. 75 వేలు మంజూరు

పిరంగిపురం, జనవరి 7— గుంటూరు జిల్లా పిరంగిపురం పంచాయతీ సమితి సర్వ సభ్య సమావేశం ఇటీవల ప్రెసిడెంటు శ్రీ పొదుల కోటిరెడ్డి అధ్యక్షతన జరిగినది. 1967-68 సవరణ బడ్జెట్టు, 1968-69 అంచనాల బడ్జెట్టును ఏకగ్రీవంగా ఆమోదించారు. గ్రామీణ రహదారులకు రు 75 వేలు, వ్యవసాయానికి రు 31 వేలు, ఎత్తిపోతలకు రు 14 వేలు, గ్రామీణ మంచినీటి పథకానికి రు 40 వేలు, పాఠశాలల నిర్మాణానికి రు18 వేలు ఖర్చుచేయడానికి తీర్మానించారు.

సూర్యనంగా ఎన్నికైన పెదకాకాని సర్పంచ్ శ్రీ మాగంటి నారాయణ ప్రమాణ స్వీకారం చేశారు. స్థాయీసంఘాల భాగీలు ఎన్నికలు జరిపి, ఒకటవ స్థాయీసంఘానికి శ్రీ త్రిపురనేని అంజనేయులును, అరవ స్థాయీసంఘానికి శ్రీ కంజుల ఎల్లమందా రెడ్డి, శ్రీ యేడుపు తోటిరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ ఆర్. వి. ఎస్. నరసింహారావు బడ్జెట్టును ప్రవేశ పెట్టారు.

సతెనపల్లి మార్కెటింగ్ సొసైటీకి కొత్త పాలకవర్గం

పిరంగిపురం, జనవరి 7— సతెనపల్లి కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీకి ఎన్నికను అధికారి శ్రీ కె. వి. ఎస్. మాధవరావు పర్యవేక్షణలో జరిగిన సహకారసభలో ఇటీవల ఈ కింది వారు ఎన్నికయారు: శ్రీ వన్నెల వెంకటరెడ్డి ప్రెసిడెంటు, శ్రీ నూతలపాటి హనుమంతరెడ్డి వైస్ ప్రెసిడెంటు, శ్రీ కడ్డల కోటిరెడ్డి, దుగ్గెంపూడి వలమారెడ్డి, బసగాల రెడ్డెమ్మ, దొర్ల యల్లమందయ్య, తూమాటి సత్యనారాయణదాదయ్యలు. చింతల పాటి శివసుబ్రహ్మణ్య బోయపాటి, పి. సి. వెంకటరెడ్డి.

విడుదలలో సాహిత్య సభలు

విడుదల, జనవరి 7— గుంటూరు జిల్లా విడుదల పి.డి.ఎస్. కాలేజి ఆవరణలో సాహితీపీఠం ఆధ్వర్యాన సంక్రాంతి సందర్భంగా 13, 14వ తేదీలలో సాహిత్య సభలు జరుగుతాయని అధ్యక్షులు శ్రీ పాములపాటి బుచ్చినాయుడు తెలియజేశారు.

మొదటిరోజు ఉదయం సభకు "ఆంధ్రజ్యోతి" సంపాదకులు, రాజ్యసభ సభ్యులు శ్రీ నార్ల వెంకటేశ్వరరావు అధ్యక్షత వహిస్తారు. డాక్టరు తూమాటి దోణప్ప, శ్రీ గోగినేని శ్రీనివాసరావు ఉపన్యసిస్తారు. మధ్యాహ్నం సభకు హైకోర్టు జడ్జి శ్రీ అవుల సాంబశివరావు అధ్యక్షత వహిస్తారు. శ్రీ సంజీవదేవ్, శ్రీ పి.ఎస్. కృష్ణ తగవాసులు ఉపన్యసిస్తారు.

రెండవ రోజు ఉదయం శ్రీ దుప్పూరి వెంకటరమణశాస్త్రి అధ్యక్షతన శ్రీ కొత్త సత్యనారాయణచౌదరి "సప్తిక" గ్రంథావిష్కరణ, పండిత గొర్రెపాటి సీతారామ సుబ్బయ్య "సరోజిని" గ్రంథ సమర్పణ జరుగుతాయి. మధ్యాహ్నం డాక్టరు కొనసేనేని సదాశివరావు అధ్యక్షతన కవితాగోష్ఠి జరుగుతుంది.

అదనపు భూమి శిస్తు సమస్యలు

కృష్ణాజిల్లా సభలలో శ్రీ గౌతు లచ్చన్న వివరణ

విజయవాడ, జనవరి 7— భూమి శిస్తు పెంచుటం సమస్యపై తీసుకోవలసిన చర్యలను కృష్ణాజిల్లా గుడివాడలో శ్రీ గౌతు లచ్చన్న ఇటీవల కొందరు పెద్దలతో చర్చించారు. ఆయన ముదినేపల్లి నియోజకవర్గం లోని గ్రామాలకు వెళ్లారు. మచిలీపట్నం వెళ్లారు.

వడాలిలో రాత్రికి దేవాలయం ఆవరణలో శ్రీ వీరమల్లు దక్షిణామయ్య అధ్యక్షతన బహిరంగసభ జరిగినది. పంచాయతీ సర్పంచ్ శ్రీ వరసా బాసుమయ్య నాయకులకు స్వాగతం చెప్పారు. ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంఘం కార్యవర్గ సభ్యులు శ్రీ కొసిక్కల్లు సుబ్బారావు వెనుకబడిన వర్గాలకు చేస్తున్న సేవలను వివరించారు. జిల్లా స్వతంత్రవాణి ప్రధానకార్యదర్శి శ్రీ వి. వెంకటేశ్వరరెడ్డి స్వతంత్ర పార్టీ సాధించిన విజయాలను వివరించారు.

శ్రీ లచ్చన్న మాట్లాడుతూ పోవలిశం పేజీతో అభ్యర్థులుగా నిలబడిన ప్రతిపక్షాలతో కాంగ్రెసు ప్రభుత్వం కలిగించిన కష్టనష్టాలను బోధాపరచంగా వివరించారు. భూమిశిస్తును గురించి రైతులు అనుసరించవలసిన విధానాలు చెప్పారు. మచిలీపట్నం నియోజకవర్గం అర్తమూరు గ్రామస్తులు శ్రీ లచ్చన్నకు స్వాగతవాద్యాలతో స్వాగతం చెప్పారు. వారికి శ్రీ మోదకరి నరసింహం అధ్యక్షతవహించారు.

శ్రీ మోదల్ల సూర్యప్రకాశరావు స్వాగత వక్తలు పలికారు. శ్రీ మోదుగమూడి అంజనేయులు గ్రామస్తుల తరపున శ్రీ లచ్చన్నకు వస్త్రబహూకరణ చేశారు.

శ్రీ లచ్చన్నగారి సేవా, త్యాగపటిమలను గురించి గ్రామస్థులు ఎదురుచూస్తున్న ఇబ్బందులను వివరిస్తూ సభ్యులు శ్రీ నరసింహం, శ్రీయుతులు మోదర్ల కృష్ణమూర్తి, శ్రీ ఎం. వి. శర్మ, పేమూరి నాగభూషణం, యార్లగడ్డ వీరాస్వామి మాట్లాడారు.

శ్రీ లచ్చన్న మాట్లాడుతూ గ్రామాలలోని రైతు కూలీలు కలసికట్టుగా వున్నవారు వారు సాధించుకో లేదనుకూ వుండదన్నారు. వ్యక్తి ప్రతుత్వ విధానాలవల ప్రజలకు కలుగుతున్న కష్టనష్టాలను ఆయన వివరించారు. ప్రతిపక్షంగా స్వతంత్ర పార్టీ ప్రజల అండదండ కలవడుతుందని, యదార్థపక్షయాలను ప్రజల ముందుపుంచుతుందనీ స్వతంత్ర పార్టీ ధ్యేయమని చెప్పారు. శ్రీ మోదుగమూడి అంజనేయులు వందన సమర్పణంతో సభ సమాప్తమైంది.

కల్లుజోళ్లు బహూకరణ

విజయవాడలో లయన్సు క్లబ్బు ఆధ్వర్యాన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జనవరి 7— నిన్న రాత్రి ఇక్కడ జరిగిన లయన్సు క్లబ్బు సమావేశంలో అధ్యక్షులు శ్రీ జె. పి. డి దృష్టి లోపంగల వారికి కళ్లద్దాలందించి ఇచ్చింగా సుల ఉపకారాలను బహూకరించారు.

డాక్టరు డి. ఎల్. నారాయణ విషయ దిక్సూచి వివరించారు.

శ్రీ కె. పిళ్లారిసన్ లయన్సు క్లబ్బు నిర్వహించిన కార్యక్రమాలను వివరించారు.

కార్యదర్శి శ్రీ యిద్దనపూడి చిరంజీవిరావు వందన సమర్పణం చేశారు.

పెద్దాపురం మునిసిపల్ కౌన్సిల్ సమావేశం

పెద్దాపురం, జనవరి 7 —స్థానిక పురపాలక సంఘం సర్వసభ్య సమావేశం నాలుగవ తేదీన. ఇక్కడ చైర్మన్ శ్రీ ముప్పన రామారావు అధ్యక్షతన జరిగినది.

ఒక్కొక్క వార్డులోని రోడ్ల సమీపాలు అయిన వందల చొప్పున 17 వార్డుల ఎనుబలకు రు 8,50 లు, రామారావు పేటలోని ఒకటవ నెంబరు పాఠశాలకు భవనాన్ని శిథిలం చేసేందుకు, రు. 4,400 లు, మునిసిపల్ ట్రాక్టరీ డ్రైవరీ ఏజు, బ్రేక్ ఇన్ స్పెక్టరు ఏజులకు, రు 1, 700 లు శ్రీ పొట్టి శ్రీరాములు స్మారకచిహ్నానికి విశాఖలో నిందరూపాయలు కేటాయిస్తూ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించారు.

మునిసిపల్ వైస్ చైర్మన్ శ్రీ బల్లా రామారావు వందనసమర్పణం చేశారు.

తెనాలి సమితి కార్యాలయంలో ముఖ్యమంత్రి చిత్రపటావిష్కరణ

తెనాలి, జనవరి 7—రాష్ట్ర మధ్యవర్తి పేద కాలమంత్రి శ్రీ పెద్దిగళ్ళ సత్యనారాయణ రావు గతనెల 31 వ తేదీన తెనాలి పంచాయతి సమితి కార్యాలయంలో ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి చిత్రపటాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు సమితి ప్రెసిడెంటు శ్రీ మన్నె సత్యనారాయణ అధ్యక్షతవహించారు. సమితి తరపున శ్రీరామపాటి అంజనేయులు స్వాగతమర్పణం చేశారు.

మంత్రి శ్రీ సత్యనారాయణ ప్రసంగిస్తూ, రాష్ట్రప్రభుత్వ ఖజానాల వసూళ్ళు, పంచాయతి నియంత్రణ, శిక్షణకిక్షా బదిలీల నిర్వహణ, గ్రామాల అభివృద్ధి కార్యక్రమాలలో తెనాలి సమితి చేసిన కృషిని, చేరిన అభివృద్ధిని ప్రశంసించారు.

కోనుమోలు పరిషత్ సంఘానికి కొత్త పాలకవర్గం ఎన్నిక

కాసుమోలు, జనవరి 7— ఇటీవల స్థానిక శ్రీ వరలక్ష్మీ విలాస్ థియేటరులో సహకార పరపతి సంఘం బ్యాంకి ఎన్నికలు జరిగాయి. ఈ కింది వారు డైరెక్టర్లుగా ఎన్నికయారు: సర్వశ్రీ కొండవల్లి రంగయ్య, అడిపా రామయ్య, గద్దం హనుమంతరావు, నూనూ నాగేశ్వరరావు, దాసరి వెంకట కృష్ణారావు, అక్కమాడు బాలసుందరం, చింతల రామస్వామి, మజ్జి మల్లయ్య, వత్తిపాటి అచినాయణను కోఆప్ట చేసుకున్నారు.

శ్రీ కొండవల్లి రంగారావు ప్రెసిడెంటు, వత్తిపాటి అచినాయణ వైస్ ప్రెసిడెంటుగా డైరెక్టరు ఎన్నుకున్నారు.

మహేంద్రవాడ : తూర్పుగోదావరి జిల్లా మహేంద్రవాడ పంచాయతీకి రాబోయే రోజులలోపలు శ్రీ గిరిజాపాయత్ అధ్యక్షతన 1967-68 సంవత్సరం అమ్మి దా శుల పన్నులు నూటికి నూరు పాళ్ళు వసూలు చేశారు.

రేపలె : గుంటూరు జిల్లా లోకల్ బైజరీ అథారిటీకి రేపల్లె పురపాలక సంఘం కొన్ని లక్షల రూపాయల ఇద్దరు ప్రతినిధులు శ్రీ పరుచూరి శ్రీ రామకోటేశ్వరరావు, శ్రీ వెలగోటి జలరామయ్య ఎన్నికయ్యారు. వీరు కాక, శ్రీ జి. వెంకటకర్మ కూడా పోటీ చేశారు.

ఘంటసాల : ఎంప్లాయిస్ కర్చరల్ అసోసియేషన్‌కు నూతన సంవత్సరానికి ఈ కింది పాలకవర్గాన్ని మొన్న ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు: డాక్టరు ఎ. వెంకటేశ్వరరావు ప్రెసిడెంటు శ్రీ ఎం. ఎం. శివరామమూర్తి వైస్ ప్రెసిడెంటు, శ్రీ ఆర్. వి. ఉమాపతి సెక్రటరీ, శ్రీ జి. లీలాకృష్ణయ్య జాయింటు సెక్రటరీ, శ్రీ కె. రంగారావు కోశాధికారి, మరి నలుగురు సభ్యులు.

వినుకొండ : కాలూరా నన్ గజిటెడ్ ఉద్యోగులు ఇటీవల శ్రీ సి. హెచ్. రామకోటేశ్వరావు అధ్యక్షతన సమావేశమై నూతన సంవత్సరానికి ఈ కింది వారిని పాలకవర్గం సభ్యులుగా ఎన్నుకొన్నారు: అధ్యక్షులు: శ్రీ డి. సాంబశివరావు, ఉపాధ్యక్షులు: శ్రీ వి. నాగేశ్వరరావు, సెక్రటరీ: శ్రీ డి. గోపాలకృష్ణమూర్తి, జాయింట్ సెక్రటరీ: శ్రీ జి. శ్రీరామచంద్రమూర్తి, కోశాధికారి: శ్రీ టి. నారాయణ, మరి పదకొండు మంది సభ్యులు:

నరసాపురం : శ్రీ వాణీ సర్కిలింగ్ హోం ప్రథమ వార్షికోత్సవం ఇక్కడ మొన్న జరిగినది. సభ్యులు శ్రీ జన్నాది లక్ష్మయ్యగారు అధ్యక్షతన జరిగినది. తొలుత సర్కిలింగ్ హోమ్ నిర్వాహకులు డాక్టరు చిట్టూరి సత్యనారాయణరావు అతిథులకు స్వాగతం చెప్పారు. ప్రముఖులు పి. వి. ఎన్. రాజు, డాక్టరు ఇ. ఎన్. స్వామి, పొరిశెట్టి శేషావతారం, మొదలైనవారు ఈ సందర్భంగా ప్రసంగించారు.

వేగివాడ : పంచాయతి అధ్యక్షుడు వీధి వీధులను పెదపాడు పంచాయతి సమితి అధ్యక్షులు శ్రీ పేగుంటు రత్నరత్న రామయ్య ప్రారంభించారు. పెదపాడు గ్రామాభివృద్ధి గురించి ఉపన్యసించారు.

ఏలూరు: పెదపాడు పంచాయతి సమితి గ్రామసేవకులు, పేపకల అసోసియేషన్ సర్వసభ్య సమావేశం మొన్న ఇక్కడ కేసరి పలి ఆంజనేయులు సత్రంలో జరిగినది. నూతన సంవత్సరానికి శ్రీ కె. పోతురాజు అధ్యక్షులు. శ్రీ ఎ. సూర్యనారాయణ కార్యదర్శి. ఉపాధ్యక్షులుగా శ్రీమతి వి. హేమలతమ ట్రజరరుగా శ్రీ ఎ. కృష్ణారావును ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

అడవులదీవి : మొన్న ఇక్కడ మూడు రోజులపాటు శ్రీ గిరిజాపాయత్ అష్టమ వార్షికోత్సవాలు జరిగాయి. గిరిజా ప్రదాత శ్రీ వీరమాదనేని వెంకట్రామయ్య కార్యక్రమాలను నిర్వహించారు. శ్రీ యల్లాప్రగడ వెంకట రమణరావు, శ్రీ యల్లాప్రగడ వెంకట ఉమామహేశ్వరరావు అధ్యక్షత వహించిన సభలలో శ్రీ పాపిరెడ్డి మూర్తిరెడ్డి, శ్రీ వీరమాదనేని అంజనేయస్వామి ఉపన్యసించారు. శ్రీ అయినంపూడి కేయ్యూ భానుశాయి అధ్యాత్మ రామాయణ కీర్తనలు గానం చేశారు. శ్రీమతి రాదేపల్లి సరోజిని భాగవతాలు "భీష్మాచార్య భంగం" హరికథ చెప్పారు. శ్రీ కె. వి. పల్లికార్జునరావు వందన సమర్పణలో గీతాలాపనతో ఉత్సవాలు జయప్రదంగా ముగిశాయి.

సతైనపల్లి : ఆర్యక్షియా ప్రతినిధి వర్గం నాయకులు మొన్న నాగార్జున సాగర్ నుంచి వచ్చారు. పుష్కలమైన వారికి ఘనమైన స్వాగతం ఇచ్చారు. డాక్టరు ఆర్. హనుమంతరావు అధ్యక్షతన సభ చేశారు. ఈ ప్రతినిధి వర్గంలో మాజీ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మంచికంటి నాగిరెడ్డి వుండి వివిధ ప్రదేశాలను చూపారు.

గూడూరు: ఇక్కడ ప్రభుత్వం అమ్మ వత్రి మెడికల్ ఆఫీసరు డాక్టరు సి. రాధాకృష్ణారెడ్డి అకస్మాత్తు మృతికి ఉపయోగం కలిగే తిం అధునాతన సెక్షన్ ట్యాంకు, ల్యాబొరేటరీ కట్టించ

"భాషా సమస్యను ఏ ఒక్క పార్టీ పరిష్కరించజాలదు"

ఎ. ఐ. సి. సి. అధ్యక్షుడు శ్రీ కె. డి. మాలవీయ ఉద్ఘాటన

హైదరాబాద్, జనవరి 7— భాషా సమస్య రాజకీయ పక్షాలతో సంబంధం లేకుండా పరిష్కరించ జగిన అతి పెద్ద సమస్య అని ఎ. ఐ. సి. సి. అధ్యక్షుడు శ్రీ కె. డి. మాలవీయ నిన్న ఇక్కడ అన్నారు.

ఉద్రేకంతో కారణం కూడా పైన తెలిపిన సమస్య ప్రజల సంతోషిత్వాన్ని తమలో ఎప్పుడూ ప్రవర్తించక కూడదని అయన అన్నారు.

శ్రీ మాలవీయ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీకి శాశ్వత ప్రత్యేక ఆహ్వానితులు. వర్కింగ్ కమిటీకి సంప్రతించిన అనంతరం భాషా సమస్యపై డి. ఎం. కె. అనసంఘం, ఎస్. ఎస్. పి. మొదలైన పార్టీలు ఏక గీతంగా తమ్మే కర్ణయాన్ని తామ్ అమోదించగలవని ప్రధాన ఒక ప్రకటన చేయాలని అయన అన్నారు. ఈ పార్టీలు గనుక ఒక ఎత్తుగడతో వారికి దారి ఎక్కడో అధికారభాషా (సవరణ) చట్టం, దాని తోపాటు అమోదించబడిన తీర్మానాలకి అందమైన అర్థం లుగా పుడాలని అయన అన్నారు.

భాషాసమస్యపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తప్పుగింగం తనకు సమ్మతమే నని శ్రీ మాలవీయ అన్నారు. కాని ఇది ఒక్క పార్టీ పరిష్కరించేదంటే ఉన్న సమస్యకాదని అయన అన్నారు.

"వివిధ సంస్కృతుల సంగమం మన భారతీయ సంస్కృతి"

కొత్త రఘూమయ్య ఉద్ఘాటన

హైదరాబాద్, జనవరి 7— భారతీయ సంస్కృతికి ప్రధానమైన లక్షణం సహనశీలత. యావత్తు అంతరించుకోవాలని శేంద్రం పెట్టుకోలేదు. భారతీయ సంస్కృతి అనే పేరు మంత్రి శ్రీ కొత్త రఘూమయ్య నిన్న ఇక్కడ ఉద్ఘాటించారు

అన్నివిధాల యూ పరిటీ అర్థ కాలేజీలో సంస్కృతం, భారతీయ భాషా సంగమానికి ప్రారంభోత్సవంచేస్తూ భారతీయ సంస్కృతిలో అన్నివిధాల వివిధ మతాల సంస్కృతుల ప్రభావం పడినప్పటికీ దాని ప్రత్యేకత తత్వం ఎట్టి మార్పు రాలేదని అయన అన్నారు. ఇంత సంస్కృతులు, మతాలు ఒక్క మాట మాపలంలో సహజమే అందుకు ప్రధాన కారణమని శ్రీ రఘు రామయ్య అన్నారు.

భారతీయ సంస్కృతికి విరుద్ధ సంస్కృతుల సంగమమని అయన అన్నారు. బౌద్ధ, జైన, ఆర్య, హిందూ ముస్లిం లేక క్రిస్టియన్ సంస్కృతులలో ఎక్కడ దాంతో దీనిని ముడి పెట్టడానికి వీలులేదని కేంద్ర మంత్రి అన్నారు.

కాంగ్రెస్ మహాసభల సందర్భంలో సాంస్కృతిక కార్యక్రమం

జాలీలాబాదూరి నగరి, జనవరి 7— 71వ కాంగ్రెస్ మహా సభలలో పాలొనే ప్రతినిధుల వినోదం కోసం సభలు జరిగే నాలుగు రోజులు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయబడ్డాయి

దేశంలో వివిధ రాష్ట్రాల వివిధ భాషలకు చెందిన నిండిన కళాకారులు ఈ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయబడ్డాయి

ఈ కార్యక్రమాలు రోజూ సాయంత్రం ప్రారంభమవుతాయి. మొదటి రోజున జరిగే రెండున్నర గంటల కార్యక్రమంలో కూచిపూడి నృత్యం, హిందీ, పంజాబీ, తెలుగు జానపద గీతాలు, రాజస్థాని జానపద గీతాలు (లోక్ గీత్), మరాఠీ గీతాలు ఉంటాయి.

రెండవ రోజున మణిపురి నృత్యం, కన్నడ మహిళలు, బాగ్, అస్సామీ, తమిళ జానపద నృత్యాలు, బిహార్, మీరాపూర్ ప్రాంతాల నృత్యాలు, బెంగాలీ గీతాలు, గుజరాతీ నృత్యం ఉంటాయి

ఏడవ రోజు ఉదయం ఎంబడీ గీతాలు కశ్మీరీ నృత్యం, వాయిద్య సంగీతాలు, కుమారి యామినీ కృష్ణమూర్తి కూచిపూడి నృత్యం కార్యక్రమాలకి ప్రధాన అలంకరణ చేకూర్చుతుంది.

ఆరవ రోజు అంటే 11 వ తేదీన 126 నిమిషాలపాటు జరిగే ఎద్దుపట్టి శ్రీనివాస కళ్యాణం నృత్య కార్యక్రమం ప్రదర్శించబడుతుంది.

పాంపక్కనిక కార్యక్రమాలన్నీ రాత్రి 9.00 గంటల నుండి లాలీబహదూరియా గ్రేట్ ఎగ్జిబిషన్ సెంటర్ లో జరుగుతాయి.

తెనాలిలో రక్తదాన సమితి ఏర్పాటు

తెనాలి, జనవరి 7— గత మూడు రోజుల క్రితం తెనాలి రక్తదాన సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ ఆదిత్య ఏర్పాటు చేసిన ప్రకటన ప్రకారం మధ్య రాత్రి ఎట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు అయింది. రక్తదాన సమితి ఆధ్వర్యంలో ఆదివారం రోజున పూటకు రూపాయి వారీ... మిగిలిన అదనపు ఆదాయం పూర్తి రూపాయి వారీ... 1 21 శాతం నిధులు జరిగినది.

మొదటి... రక్తదాన శిబిరం గుంటూరు...

ఏలూరు పట్టణంలో పారిశుద్ధ్యంపట్ల శ్రద్ధ

చెయిర్మన్, కౌన్సిలర్లకు సంక్షేమ సంఘం సన్మాన సభలో విజ్ఞాపన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) ఏలూరు, జనవరి 7—

పట్టణ పారిశుద్ధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించవలసిందిగా మొన్న సానికి పురపాలక సంఘం అధ్యక్షుడి, ఉపాధ్యక్షుడి, అల్డర్ మన్, కౌన్సిలర్ కు తాము చేసిన సన్మాన సభలో సంక్షేమ ప్రయాణికుల సంఘం వారు అభ్యర్థించారు.

పట్టణ ప్రయాణీకుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీ ముంగల దేవేంద్రరావు తమ అధ్యక్షోపన్యాసంలో అతి యేసిన స్వల్ప వ్యవధిలో చేపట్టిన గణనీయమైన అభివృద్ధిని వివరించారు.

ఈ సందర్భంలో గ. 32 లక్షల రూపాయల ఆదాయం కల ముసలంపాటి ఏరు చేయిస్తున్నారో తెలుపుతూ పాత్రు పట్టణ పౌరులందరికీ పున్నదని, పట్టణంలో పారిశుద్ధ్యం, రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సరఫరా మొదలైనవి అధ్వాన్నంగా వున్నాయని, కొన్ని రోడ్లు, కొన్ని కర్రలు కూలి, మత పార్టీ, కార్యక్రమాలకు అడ్డంగా కలిగి కట్టుగా నడిచేయవలసి వున్నదని ప్రస్తావించారు. సంఘం తరపున శ్రీ ఏలా సరాయణరావు సభకి స్వాగతం సమర్పించారు.

పట్టణ ప్రయాణీకుల సంఘం తమ దృష్టికి తీసుకొచ్చిన విషయాలను శ్రద్ధతో, నాణ్యతతో పరిశీలించి, ఎక్కడ గలవని మూసివేసి కొన్నిటి చెయర్మన్ శ్రీ మోతీ కృష్ణారావు, కౌన్సిలర్లు శ్రీయుతులు వీరు ఎస్. వెంకటనారాయణ ఎస్. కె. వి. కృష్ణారావు, యారకమ్మయ్య, పాపారావు, సూర్యనారాయణ శ్రీహరిరావు, భీమారావు, సీతారం కృష్ణ బాగ్గానాలచేశారు.

సభలో శ్రీయుతులు సామంతుల వెంకటేశ్వరరావు, కమ్ముల సుబ్బయ్య, కె. జయశేఖర్, ఆకుల సుబ్బారావు, రంగా వెంకటస్వామయ్య మాట్లాడుతూ ఒక ప్రక్కన రోడ్లు, మరొక ప్రక్కన గుంటలు. ఇంకొక వైపు మరికి పిట్టగోడ ఉంటుంది. తుక్కుల పెద్ద మాంటపిలిచే పడిపోవు పొట్లు, గోడలు ఇవన్నీ రోడ్లు ఎలా ఆరోగ్యాన్ని, కోళ్లు కలిపి పెంచేటం పాంపేమన్నాయని, ఈ దౌర్భాగ్య స్థితి ఇలాగే కొనసాగ నివ్వకూడదని తీర్మానం కొనసాగించారని తీర్మానించారు.

శ్రీ ఉదయ, సంఘ కార్యదర్శి శ్రీ మోదర్ల కృష్ణమూర్తి స్వాగతం పలికారు. సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ దారపు హనుమానాయణ తమ్మ తులను పెప్పుమాలాలతో సత్కరించారు.

కాసు సమర్పించిన సన్మాన, వివిధ సభలలో పట్టణ ప్రయాణీకుల సంఘం వారు పురవాసుల పక్షాన అర్పణం చేసిన పూర్తిచేయవలసిన పనులను కొన్ని గుర్తు చేశారు

"ఇప్పుడు పెన్న పనులను సవ్యయం పరచి ఎక్కువలో ఏ అన్ని ప్రాంతాలకు 11 లక్షల గ్యాలన్లకు బదులు కనీసం 15 లక్షల గ్యాలన్లు మంచినీటిని సరఫరా చేయాలి. ఇప్పటి వలె 7.30 గంటలు మాత్రమే నీటిని సరఫరా చేయడం కాక, 14 గంటలు పాటు నీటిని అందించాలి. మార్కెట్ యార్డు ఒక చెరువులో కైనా వాడుకకు తీయాలి. నేనని ఎ ఎస్లోగాడ్ పిలు పెడేలను మంచి స్థితిలో వుంచాలి. గ్రామంగా ప్రారంభించిన మెకానికల్ పిలు పెడేలను పట్టణానికి వని పేయాలి. 3 50 లక్షల గ్యాలన్లు ఎడుగు అదనపు గ్యాలన్లు నీళ్ళు తీసేలాలదంటారి

"నీటి ఎంపులు మరి. ఇడ్లు ఎంపులు మంచి ప్రజలకు ఉపయోగపడేటట్లు వృథా పోయే నీటిని అరికట్టడానికి ఏకకాలంలో నీళ్ళు లేదు, ఇడ్లు లేదు ఎంపులు యథా స్థానాలలో వుంచాలి. ఈ సమస్యపైన ప్రభుత్వపక్షం ఎత్తకం విజయం కూడా అవుతుంది.

"కాలువకు దక్షిణ భాగాన ప్రయివేటు ఎత్తు 1865 నాటికి సుమారు 40 లక్షల రూపాయలతో పూర్తిచేసి బడింది. అయితే, అయిదువేలకు పైగా ఇళ్ళు పొరుగు ఏర్పడివలసి వుండగా. ఇప్పటికి మూడు వందల ఇళ్ళు మాత్రమే కనెక్షన్ ఇచ్చారు. మిగతా ఇంద కూడా త్వరితగతిన కనెక్షన్లు ఇచ్చి బ... మూడాలి. ఇందువల్ల తగిన ఆదాయం వస్తుంది. ప్రజలకు అదనంగా చెల్లిస్తున్న పెండేజ్ వార్షికి తగిపోతాయి. దోమలసమస్య కొంత పరిష్కారమై పోతుంది.

"మునిసిపల్ కాలనీలో వివరీతమైన జాప్యాన్ని పరిహరించాలి. పట్టణంలో వి రోడ్లను క్రమంగా తారురోడ్లుగా మార్చాలి ప్రస్తుతం వున్న తారురోడ్లను మెరుగుపరచి మంచిస్థితిలో వుంచాలి.

"మరి పిపాలిటికి భవిష్యత్తులో అవసరం లేని శాఖలలాగా ఎమిటో చూసి ప్రజలకు అమ్మి ఆదాయాన్ని పెంచాలి పట్టణప్రజలకు సమస్యలన్నిటిని పరిష్కరించడం అవసరమని అందరి

"రిజర్వులకు కాస్త్రీ సుద్ధరికి కనీసం ఒక దాకిరేవును నిర్మించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి."

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd.- Vijayawada-2
Editor: Narla Venkateswararao

నెల్లూరు, తెనాలిలో శ్రీ విజలింగప్పకు స్వాగతం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, జనవరి 7— మద్రాసు నుంచి హైదరాబాద్ వెడుతున్న కాంగ్రెస్ స్పెషల్ రైలు నిన్న మధ్యాహ్నం ఇక్కడకు వచ్చిన సందర్భంలో కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికయిన శ్రీ నిజలింగప్పకు, శ్రీ కామరాజ్‌కు అఖండ స్వాగతం యిచ్చారు. దాదాపు మూడువేల మంది రైల్వే స్టేషన్ వద్ద వారికి స్వాగతం యిచ్చారు.

నెల్లూరు మునిసిపల్ చైర్మన్ శ్రీ అనం వెంకటరెడ్డి కాంగ్రెస్ ప్రతినిధుల గౌరవార్థం టిఫిన్ చేశారు.

తెనాలిలో స్వాగతం

తెనాలి రైల్వే స్టేషన్ వద్ద రాత్రి మద్య నిషేధశాఖ మంత్రి శ్రీ వి. నర్సింగరావు, కొనసీమ సత్యరాజా డి ఇందిర మునిసిపల్ చైర్మన్ శ్రీ బండ వెంకయ్య పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ మామిడి శేషేశ్వరరావు ప్రభృతులు శ్రీ నిజలింగప్పకు, శ్రీ కామరాజ్‌కు స్వాగతం యిచ్చినవారిలో వున్నారు.

కరవుభత్యంపై ప్రభుత్వ నిర్ణయం: ఉద్యోగుల నిరసన

ఆందోళన కొనసాగింపుకు కార్యాచరణ మండలి నిర్ణయం

హైదరాబాద్, జనవరి 7— రాష్ట్రప్రభుత్వ ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ మండలి కరువుభత్యం హెచ్చింపు ఎక్కువగా ప్రతిపాదించ చేసిన ప్రకటనపట్ల నిన్నరాత్రి అసంతృప్తి వెలిబుచ్చింది.

తమ కొర్కెను పూర్తి తీరడానికి మార్గాంతరంలేని కారణంగా ఆందోళనను కొనసాగించాలని మండలి నిర్ణయించింది.

కాంగ్రెస్ మహాసభ సందర్భంలో జనవరి 10 వ తేదీన ప్రదర్శన జరపాలని ఇంతకు పూర్వం మండలి నిశ్చయించింది.

తమతో చాలావు నెలరోజులుగా జరిపిన చర్చలు సాగిస్తూ వచ్చి, చివరకు ఏకపక్షంగా నిర్ణయాలను ప్రభుత్వం ప్రకటించడం దురదృష్టకరమని ఒక ప్రకటనలో మండలి పేర్కొన్నది.

శేరళ మత్స్య పరిశ్రమశాఖ మంత్రి శ్రీ అహ్మద్ కురిక్కాల్ జనవరి 10 వ తేదీన వైజాగ్ పట్టణ ఫ్యాక్టరీకి శంకుస్థాపన జేసినట్లు కొచిన్ వార్త.

విజయవాడలో "గొల్లభామ" చిత్ర ప్రదర్శన నిలుపుదల

సబ్ కలెక్టర్ ఉత్తరువు

విజయవాడ, జనవరి 7— పట్టణ యాదవ మహాసభ అభ్యంతరాన్ని పురస్కరించుకొని రాజమహేంద్రవరంలో ప్రదర్శించబడు చున్న శోభనాచల పిక్చర్సువారి "గొల్లభామ" చిత్ర ప్రదర్శనను నిలుపుదల చేయవలసిందిగా విజయవాడ సబ్ కలెక్టర్ ఆదేశించారు.

పట్టణ యాదవ మహాసభ అధ్యక్షుడు శ్రీ డి. వి. దాస నాయకత్వాన యాదవ సంఘం ప్రతినిధివర్గం సబ్ కలెక్టర్‌ను కలుసుకొని ఈ విషయంపై ఒక మెమొరాండమును సమర్పించింది.

"గొల్లభామ అను పదము వాడుటవల్ల యాదవులకు అవమానము. అవహేళన కలుగుతున్నదని, ఈ పేరుకు ప్రభుత్వం ఇంతవరకు ఉత్తరువులు జారీచేసినందని వారు తమ మెమొరాండంలో పేర్కొన్నారు.

సబ్ కలెక్టర్‌ను కలుసుకొన్న ప్రతినిధి వర్గంలో శ్రీయుతులు బాదినేని సత్యనారాయణ యాదవ సంఘం ఉపాధ్యక్షులు, టి. మల్లయ్య ("యువకుమార్") సంకీర్తన సంపాదకులు, పోలం వెంకటేశ్వరరావు (కార్యదర్శి), టి. మల్లారామయ్య (ఉపాధ్యక్షులు) మనం శ్రీరాములు, కె. వి. కోటేశ్వరరావు, ఎల్. అప్పలస్వామి (పట్టణ కార్యదర్శి) ఎన్. గోపాలస్వామి, డాక్టర్ డి.ఎన్. ఆర్. స్వామి ప్రభృతులు ఉన్నారు.

నెల్లూరు జిల్లా కలెక్టరు

నెల్లూరు, జనవరి 7 — నెల్లూరు జిల్లా కలెక్టరుగా శ్రీ ఎన్. ఆర్. శంకరం వెడుతరని వార్తలను శ్రీ ఎన్. కె. మురళీధరరావు వద్దనుంచి స్వీకరించారు.

శ్రీ మురళీధరరావు హైదరాబాద్ బదిలీ అయిన సందర్భంలో జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ ఎన్. కుందరేశరెడ్డి అల్పాహారవిందు చేశారు.

మదురై రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి జనవరి 17 వ తేదీన పునఃప్రారంభించడానికి అధికారులు నిర్ణయించారు.

ఆడపడుచులు అనివేళలా తోడునీడగా నిలవాలి!

40 రోజు

SUBHASHINI ART PICTURES

పూర్ణా

సుభాషిణీ ఆర్ట్ పిక్చర్సు

ఆడపడుచు

స్క్రీనప్లే. యల్.వి.ప్రసాద్ | మాటలు ప్రత్యగాత్మ | నిర్మాత దర్శకుడు కె.హేమాంబరధరరావు

క్రీడాభిరామం

బాపట్లలో చెడుగుడు పోటీలు సమాప్తి

ఛాంపియన్‌గా శ్రీ ఎస్. హనుమంతరావు రాక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బాపట్ల, జనవరి 7— గత పది రోజులుగా ఇక్కడ జరిగిన అఖిల భారత చెడుగుడు టోర్నమెంట్లలో ఉత్తర పెంకట సుబ్బారావు మెమోరియల్ కొండపొట్టవారి బాలెంపాడు పట్టణ ఫ్రెండ్స్ టీంవారు ఫైనల్సులో గెలుపొంది పంచూరి పేరయ్య స్థిమను, అరు బంగారు ఉంగరాలు పంపాదించారు. కొండపొట్టవారిపాలెం క్రీడాకారులకు ఒక్కొక్క రజత గిన్నెను ఇచ్చారు. ఛాంపియన్‌గా ఆర్.టి ఆర్.సి, గుంటూరు జట్టులోనున్న శ్రీ ఎస్. హనుమంతరావును ఎన్నుకచేశారు. ఆయనకు బంగారు ఉంగరం బహూకరించారు.

ఆంధ్రప్రదేశ్‌లో పేరుగాంచిన క్రీడాకారులు జనవరి పదిహేనున విజయవాడలో మూడవదిగా ఈ సందర్భంగా విడుదల చేశారు.

విజయవాడ పి. వి. ఎస్. కళాశాల న్యాయ మాధ్యమపక్షులు, ప్రముఖ క్రీడాకారులు శ్రీ ఎడమట చెంతయ్యకు సన్మానం చేశారు. సభకు కాసనసభ్యులు శ్రీ కోన ప్రభాకరరావు అధ్యక్షత వహించారు. శ్రీ మనుపాటి బోటి కోటేశ్వరరావు బహుమతి ప్రదానం చేశారు. శ్రీయుతులు ఎల్. సుందరరావు, ఆ సుంచి శేషగిరిరావు ప్రసంగించారు. శ్రీ కొండపల్లి శేషయ్యగారు వందన సమర్పణతో సభ ముగిసినది.

హిందూపురంలో ఆటల పోటీలు

హిందూపురం, జనవరి 7— స్థానిక సి. వి. జి. మిషన్ కాంపౌండ్‌లో ఇటీవల ఈ కింది ఆటల పోటీలను నిర్వహించారు: బ్యాడ్మింటన్ : పైపై విన్నర్స్ : శ్రీ ఎం. డి. ఎస్. ప్రకాశ్ జట్టు. రన్నర్స్ : శ్రీ కె. జాకబ్‌రాజ్ జట్టు, డబుల్స్ : విన్నర్స్ : శ్రీ కె. జేకబ్ రాజ్ జట్టు. రన్నర్స్ : శ్రీ దివకర్ జట్టు. ఫుట్‌బాల్ : విన్నర్స్ : శ్రీ కె. జాకబ్‌రాజ్ జట్టు. రన్నర్స్ : శ్రీ ఎం. పన్నారావ్ జట్టు.

బహుమతి ప్రదానోత్సవం సభకు శ్రీ ఎం. ఫ్రాంక్లిన్ అధ్యక్షత వహించారు. మునిసిపల్ చైర్మన్ ఎస్. ఓ. క్రిస్టోఫర్ బహుమతులు వందారు.

ఫుట్‌బాల్ రన్నర్లకు వ్యక్తిగత పతకాలను స్థానిక మునిసిపల్ అల్డర్మన్ శ్రీ కె. అనంత రామయ్య రన్నర్స్‌కు 15వ వార్డు మునిసిపల్ కౌన్సిలరు శ్రీ వి. సిద్దప్ప శ్రీ రాజు ఎతకాలు బహూకరించారు. బ్యాడ్మింటన్ అటగాండ్రకు వ్యక్తిగతబహుమతులు శ్రీయుతులు పి. విల్సన్, ఎం. జె. జి. ల్యాదం బహూకరించారు. ఈ ఆటల పోటీలను శ్రీయుతులు పి. డి. సరంగోత్తి, పి. విల్సన్ స్టోర్స్ గేమ్స్ కమిటి సరంగా నిర్వహించారు. శ్రీ ఎం. కామన్ దేవిడ్ వందన సమర్పణచేశారు. శ్రీ విల్సన్ క్రీడాకారులకు, అభ్యాగతులకు అల్పాహారవిందు చేశారు.

ఆంధ్రరాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ పోటీలు

గుంటూరు, జనవరి 7— స్థానిక శ్రీవెంకటేశ్వర బాల్ బ్యాడ్మింటన్ క్లబ్బు ఆధ్వర్యాన శ్రీ మాకేటి గురవయ్య హైస్కూల్ గ్రౌండ్స్‌లో 18 నుంచి 21 వ తేదీ వరకు ఆంధ్రరాష్ట్ర బాల్ బ్యాడ్మింటన్ పోటీలు జరుగుతాయి.

టోర్నమెంటు కమిటి అధ్యక్షులు శ్రీ మాకేటి వెంకటరామకోటి ముఖ్యాతిథి తండ్రి కీర్తిశేషులు శ్రీ మాకేటి గురవయ్యస్మారకార్థం బహూకరించిన సుమారు అయిదు వందల రూపాయలు విజేత కలరోలింగ్ ట్రోఫిని ఎక్కడలకు అందజేయడం జరుగుతుంది.

ఆంధ్రప్రదేశ్‌లోని కళ్ళుపు, కాలేజీలు, పాఠశాలలు, ప్రయివేటు సంస్థలకు చెందిన ఎవరయిన పోటీలలో పాల్గొనవచ్చు. వివరాలు శ్రీ జి. రామారావు కార్యదర్శి ఎస్. వి. వి. విద్యలు. 10/2 అరండల్ పేట గుంటూరు-2 చిరునామా నుంచి పొందవచ్చు. దరఖాస్తుల స్వీకరణ 12 వ తేదీతో ముగుస్తుంది. మరుసటి రోజు జరుగుతుంది.

తొప్పిపూడిలో ఆటల పోటీలు

తొప్పిపూడి, జనవరి 7— తూర్పుగోదావరి జిల్లా తొప్పిపూడిలో సంక్రాంతి సందర్భంగా 14 నుంచి 17 వ తేదీవరకు బ్యాడ్మింటన్, కబడ్డీ ఆటలలో శ్రీ రామారెడ్డి స్మారక వర్గం ఆధ్వర్యం పోటీలను నిర్వహించనున్నారు.

ఎనిమిది మైళ్ళకుపైగా దూరం నుంచి వచ్చి పాల్గొనేవారికి భోజన, వసతిసదుపాయాలు ఉచితంగా కల్పిస్తారు. పెద్దల వసతితో బహుమతుల ప్రదానం జరుగుతుంది

"ఎప్పుడు వస్తాయో తెలియని, వర్షాలని గురించి అతను చింతించ నవసరం లేదు... కురదుకొంటే అతని దగ్గర కిర్లోస్కర్ డీసెల్ ఎంజిన్ పంపింగ్ సెట్ వుంది. అది అతనికి ఆశాభంగమును కలుగజేయదు.

కిర్లోస్కర్ డీసెల్ ఎంజిన్‌లు వీటికి ప్రసిద్ధి కెక్కినవి:

- సునాయాసంగా స్టార్ట్ అవడం
- పొడవకుండా పనిచేయుట
- వాడకపు ఖర్చు తక్కువ
- విడి భాగములు లభించుట
- దేశమంతటా డీలర్లు వుండడం
- అమ్మకం తరువాత సర్వీసు

అతని నమ్మకము...



టైపు 1 ఎంజిన్ పంపుసెట్ (3 హార్స్‌పవర్)



ఎచి 1 ఎంజిన్ పంపుసెట్ (5 హార్స్‌పవర్)



1 ఎమ్ ఎంజిన్ పంపుసెట్ (10 హార్స్‌పవర్)

కిర్లోస్కర్ డీసెల్ ఎంజిన్ మాత్రమే రక్షా నమ్మకమును కలుగజేస్తుంది

Kirloskar తయారు చేయువారు: కిర్లోస్కర్ ఆయిల్ ఎంజిన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీసు: ఎల్ఫిన్‌స్టన్ రోడ్, కర్కీ, పూనా-3 (ఇండియా)

TOBIS BAY) KO: 6731 TEL

ఇతర వివరాలకు మీకు సమీపంలోవున్న మా అనుమతిపొందిన డీలరును సంప్రతించండి లేదా వ్రాయండి.

డిస్ట్రిబ్యూటర్లు: గుంటి అండ్ కం. ప్రై. లి., 123 మహాత్మాగాంధి రోడ్, సికింద్రాబాద్, హైదరాబాద్-2.

డీలర్లు: 1. మెస్సర్స్ తెలంగాణా ప్రేడర్సు, జయప్రకాశ్ నారాయణ్ రోడ్డు, వరంగల్ — స్టేషన్‌రోడ్, ఖమ్మం — గాంధి రోడ్డు, కరీంనగర్. 2. మెస్సర్స్ రాగార్జున ట్రేడర్స్, సుభాష్ రోడ్డు, నల్లగొండ. 3. ది హైదరాబాద్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్, 2-2-122, న్యూ బస్ స్టాండు రోడ్డు, మహబూబ్‌నగర్-125. మహాత్మా గాంధి రోడ్డు, సికింద్రాబాద్. 4. మెస్సర్స్ కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్, రాష్ట్రపతి రోడ్డు, సికింద్రాబాదు. 5. మెస్సర్స్ విజయమారుతి ఇండస్ట్రియల్ ఏజన్సీస్, 7-4-394, దేవిరోడ్డు, విజయవాడ. 6. మెస్సర్స్ సాగర్ ఏజన్సీస్, నిర్మల్ జిల్లా, ఆదిలాబాద్.

డిస్ట్రిబ్యూటర్లు: కిర్లోస్కర్ బ్రదర్స్ లి., 333/243, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్, హైదరాబాద్-3.

డీలర్లు: (1) శ్రీ కుమార హరనాథ్ ఇంజినీరింగ్ కం., దాబాగార్డెన్స్, విజయనగరం-1. బ్రాంచి: శ్రీకాకుళం — మెయిన్ రోడ్డు, రాజమండ్రి — పాత మునిసిపల్ ఆఫీసు రోడ్, విజయవాడ-1 — మునిసిపల్ బిల్డింగ్స్, కర్నూలు. (2) శ్రీ దత్తాత్రేయ ఇంజినీరింగ్ కం., మెయిన్‌రోడ్, కాకినాడ-1. (3) వీరభద్ర బరన్ కాంట్రాక్టు, ఎనిరెడ్డిపేట, నిడదవోలు, పశ్చిమగోదావరి జిల్లా. (4) కవ ఇంజినీరింగ్ కం., స్టేషన్‌రోడ్, గుంటూరు-1 బ్రాంచి వరదారావుపేట జిల్లా గుంటూరు. (5) రెడ్డి అండ్ కం. 1) రైల్వే స్టేషన్ రోడ్డు, కాడపత్రి, జిల్లా, అనంతపురం. 2) సుభాష్ రోడ్, అనంతపురం. (6) ఆంధ్రప్రదేశ్ కంపెనీ, దుర్గాభవన్, రాష్ట్ర ఎంపోరియం, సికింద్రాబాదు-3. (7) అర్వీ & కంపెనీ, హెచ్. 2, 3, కస్తూరి రంగ అయ్యంగార్ రోడ్డు, మద్రాసు-18. బ్రాంచి: 22118, కాన్వెంటెట్ స్ట్రీట్, మిలూరు, ఓర్తూరు.